## పస్రాలో రైస్ మిల్‌ను ప్రారంభించిన కలెక్టర్



16లో..

ములుగు జిల్లాకు ఖేల్ ఇండియా కేంద్రం ఎంపిక

చదువుకున్న యువత పరిశ్రమలను నెలకొల్పాలి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 10, డిసెంబర్, 2022 16 పేజీలు




# తప్పని శ్రమ దోపిడీ



2 లో..

- ఆశాలకు పని కష్టాలు
- పనికి తగ్గ వేతనం లేక ఇబ్బందులు
- సర్వేల పేరిట అవస్థలు
- పని భారం తగ్గించాలని వేడుకోలు
- ఉద్యోగ భద్రత కల్పించాలంటున్న కార్యకర్తలు



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండడానికి పరోక్షంగా, ప్రత్యేక్షంగా ఆశా కార్యకర్త దోహదపడుతోంది. నిత్యం పల్లెల్లో గడపగడపకు తిరుగుతూ కుటుంబ సభ్యుల ఆర్యోగ సమస్యలను తెలుసుకుంటూ, సూచనలు, సలహాలు ఇస్తూ ఆర్యోగ పరిరక్షణకు పాటుపడుతున్న ఆశా కార్యకర్తలకు మాత్రం కష్టాలు వెంటాడుతున్నారు. నిత్యం శ్రమ దోపిడీకి గురవుతున్న, పనికి తగ్గ మాత్రం వేతనం దొరకడం లేదు. ఇద్దరు చేయాల్సిన ఒక్కరిపైనా పని భారం మోపడంతో ఆశాలకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వేల పేరుతో నిత్యం పని చేయిస్తున్నప్పటికి, వారి పనిని గుర్తించి, వేతనం ఇవ్వడంలో మాత్రం ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ఆశా కార్యకర్తలు పల్లెల్లో ప్రతి కుటుంబంలో సభ్యురాలుగా మారి విధులు నిర్వహిస్తున్నప్పటికి, ప్రభుత్వం మాత్రం వారి న్యాయమైనా డిమాండ్‌లు నేరవేర్చడంలో ముందుకు రావడం లేదు. చాలిచాలనీ జీతంతో కుటుంబ పోషణ భారంతో పాటు పనుల పేరిత నెత్తిన మోయలేని పని భారం మోపుతున్నారు. పలుమార్లు తమకు పని తగ్గట్టు వేతనం పెంచాలని డిమాండ్ చేసినప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి, కరోనా బాధితులకు మందులు పంపిణీ చేయడంతో పాటు

## కొత్త క్వార్టర్ల నిర్మాణానికి సింగరేణి ఆమోదం



16 లో..

రూ.354 కోట్ల వ్యయంతో మరో 643 కొత్త క్వార్టర్లు

మరో 18 నెలల్లో నిర్మాణం పూర్తి

సిఎం ఆదేశాలతో దశలవారీగా నిర్మిస్తున్న సింగరేణి

2018 నుంచి ఇప్పటి వరకు 1853 కొత్త క్వార్టర్ల నిర్మించినట్లు సింగరేణి సిఅండ్ఎండి వెల్లడి

జయశంకర్, భూపాలపల్లి: సింగరేణి ఉద్యోగులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్రూం క్వార్టర్ల నిర్మాణంలో భాగంగా రెండవ దశలో రూ.354 కోట్ల రూపాయల వ్యయంతో 643 కొత్త క్వార్టర్లను నిర్మించేందుకు సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదం జరిగింది. మరో 18 నెలల్లో వీటి నిర్మాణం పూర్తి చేస్తామని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

### రామప్పను సందర్శించిన
## కాలిఫోర్నియా దేశస్తుడు



16లో..

## మహిళా హక్కులను కాలరాయొద్దు




16లో..

మహిళా చట్టాలను పటిష్టం చేయాలి

మహిళలే జాతి ఉన్నతికి ఆధారం

వరంగల్ క్రైం డిసిపి పుష్పారెడ్డి

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

2 లో..

నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామశివారులో 365 జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాధం జరిగింది. ఈ ప్రమాదంలో మూడు సంవత్సరాల పాప పూర్ణిమ అక్కడికక్కడే మృతిచెందగా తాత దారావత్ పాట్యాను ఆసుపత్రికి తరళిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందారు.



టూవిలర్‌ను డీకొట్టిన సిమెంట్ లారీ

తాత మనువరాలు మృతి

ఆకులతండాలో విశాదం



# శ్రమ దోపిడీ

(మొదటి పేజీ తరువాయి..)

వారి ఆరోగ్యం నయం అయ్యేవరకు సలహాలు,సూచనలు చేశారు. సొంత మనుషులు దగ్గరకు వెళ్లలేని పరిస్థితుల్లో కూడా కోవిడ్ బాధితులకు వైద్య సేవలందించారు. వీరి పనులను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును అందించింది. కానీ వీరి సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించినప్పటికి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం గుర్తించడం లేదని ఆశా వర్కర్లులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ చేసిన సిఫార్‌సుల మేరకు ఆశా కార్యకర్తలను కార్మికులను గుర్తించి, కనీస వేతనంతో పాటు పెన్షన్,ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరింది. ఎన్‌హెచ్‌ఎం స్కీమ్ ప్రైవేటీకరణ రద్దు చేసి, ప్రభుత్వమే నిర్వహించి, బడ్జెట్ పెంచాలని కోరింది. పక్క రాష్ట్రంలో ఆశలకు రూ.10 వేలు ఇస్తున్నట్లు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

**సర్వేల పేరుతో ఇబ్బందులు..**

నిత్యం ప్రభుత్వం అమలు చేసే ప్రతి పనికి పల్లెలో ఆశా కార్యకర్తలతో సర్వేలు చేయించడం అనవాయితీ వస్తుంది. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే పనులు సైతం ఆశా కార్యకర్తలను భాగస్వాములను చేయడంతో పని భారం అదనంగా చేయాల్సి వస్తుంది.పరీక్ష కేంద్రాలు, ఎలక్షన్ కేంద్రాల వద్ద సైతం ఆశా కార్యకర్తలకు విధులు తప్పడం లేదు. కానీ అదనంగా చేసిన సేవలకు మాత్రం ఎలాంటి పారితోషకం ప్రభుత్వం చెల్లించడం లేదని కార్యకర్తలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**పనుల అధికం..వేతనం శూన్యం**

నిత్యం ఆయా పనుల పేరుతో ఆశా కార్యకర్తలకు పనులు చేయించుకుంటున్నప్పటికి, పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. టీబీ టెస్ట్ కోసం తీసుకునే స్ఫూటమ్(ఉమ్మి) దగ్గర నుంచి ప్రస్తుతం ప్రారంభమైనా లెప్రసి(కుష్టు) సర్వే వరకు పనులు చేస్తున్నారు. వారికి ఇప్పటి వరకు వీటికి వేతనం అందడం లేదు. ప్రతి నెల షుగర్, బీపీల సర్వేలు చేయడంతో పాటు ఇంటింటికి వెళ్లి నెల నెల మందులు అందజేస్తున్నారు. గతంలో చేసిన కంటి వెలుగు,ఎన్‌సీడీ,కరోనా సమయంలో చేసిన పని దినాలు, ఎన్‌సీవీ,ప్యామిల్ ప్లానింగ్ సైతం డబ్బులను ఇప్పటి వరకు కార్యకర్తలు అందించలేదు.ఎన్‌డీడీ పథకం, ఈ హెల్త్ పథకం కుడా పైసలు మంజూరు చేయలేదని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రతి నెల టార్గెట్ పేరుతో కార్యకర్తలను వేధించడంతో పాటు టార్గెట్ అందుకోని వారికి జీతంలో కోత విధిస్తున్నారని వాపోతున్నారు. చేసిన పనులకు మాత్రం పైసలు ఇవ్వకుండా జీతంలో మాత్రం కోతలు విధించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికి కొందరు టార్గెట్ రీచ్ కాకపోవడంతో రూ.3వేల నుంచి రూ.4 వేలు మాత్రమే జీతం తీసుకుంటున్నారు.

ఇప్పటికైనా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తూ,పని భారం తగ్గించాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు. అనారోగ్యంతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరుతున్నారు. తమ న్యాయమైనా డిమాండ్‌లు నేరవేర్చ వరకు కుష్టు సర్వేలో పాల్గొనమని విధులకు వెళ్లకుండా నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాధం

(మొదటి పేజీ తరువాయి..)

కాగా అతని భార్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో చేర్పించారు. వివరాల్లోకి వెళితే ఆకుల తండాకు చెందిన దారావత్ పాట్యా తన భార్య లక్ష్మి మనుమరాలు పూర్ణిమలకు జ్వరం రావడంతో ఇటుకాలపల్లి గ్రామంలో ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు టూవిలర్‌పై తీసుకెళ్లి చికిత్స చేయించిన అనంతరం తిరిగి ఇంటికి వస్తుండగా మల్లంపల్లి నుంచి నర్సంపేట వైపు వస్తున్న ఎంహెచ్34పీజీ 3699 నెంబర్ గల లారీ సిమెంట్ లోడ్‌తో వస్తూ వెనుకవైపు నుంచి డీకొట్టింది. దీంతో టూవిలర్‌పై వెళుతున్న వారు అటుపక్కనే ఎగిరిపడ్డారు. ఇది గమణించిన స్థానికులు అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన వారిని పరిశీలించగా చిన్నపాప అక్కడికక్కడే మృతిచెందగా పాట్య లక్ష్మిలను ఆసుపత్రికి తరలిస్తుండగా పాట్యమార్గ మధ్యలోనే మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందడంతో ఆకులతండాలో విషాదచాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి నర్సంపేట సీఐ పులి రమేష్‌గౌడ్, ఎస్‌ఐలు చేరుకొని శవపంచనామా చేసి పోస్టుమాస్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



**భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:**

ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శాసనసభ్యులు పొదెం వీరయ్య సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ఎంతోమంది అమరులు, విద్యార్థులు ఆత్మబలిధానాలను చూసి చల్లించిన సోనియగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అలాంటి సోనియగాంధీకు తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉందని, అలాంటి జన్మదిన వేడుకలకు నా చేతుల మీదుగా జరపడం నా అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, ఎస్‌సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, ఎక్స్ గంథ్రాలయ చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, ఎంఏ జలీల్, సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, రాసామాల రాము, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యాడారి ప్రదీప్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఓంపోలు దేవకీ, పందాల సరిత, కుమారి, ఎంఆర్‌పిఎస్ నాయకులు అలవాల రాజ పాల్గొన్నారు.

# హుమన్స్‌డే సందర్భంగా బాలికలకు చిత్రలేఖనం పోటీలు

**-న్యాయమూర్తి నీలిమ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

డిసెంబర్ 10 హుమాన్స్ డే సందరన్బంగా స్థానిక ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.నీలిమ చీఫ్ గెస్ట్‌గా వ్యవహారిస్తూ స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల నందు చట్టాలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సు లో ప్రథమంగా అమ్మాయిలు చట్టాలు, హక్కుల గురించి తెలుసుకుని భవితరాలను తీర్చిదిద్దే విధంగా ఎదగాలని అన్నారు. విద్యార్థుల ప్రశ్నలను నివృత్తి చేస్తూ ప్రసంగించారు. అనంతరం విద్యార్థునిలకి లీగల్ అవైర్నెస్ వ్యాసరచన పోటీలలో నిర్వహించి ప్రతిభ చూపిన 11 మంది బాలికలకు అప్రిషియేషన్ సర్టిఫికెట్స్, మెమోంటోలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ ఎస్.దుర్గభాయ్, లీగల్‌ఎయిడ్ సోషల్ వర్కర్ తిరుమలరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లాయర్ ఎంవీ.రమణ, జైలు క్లినిక్ లాయర్స్ టి.లలిత, సంధ్య, పట్టణ సీఐ నాగరాజురెడ్డి, ఎంఈఓ సమ్మయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యయులు సఖి, సైకో కౌన్సిలింగ్ మెంబర్ రూప తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీలు చెల్లించలేక రోడ్లపై తిరగలేని పరిస్థితులు

**-దుమ్ముగూడెం సర్పంచ్‌ల ఆవేదన**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పల్లెలే దేశప్రగతికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని నానుడికి వ్యతిరేకంగా ప్రస్తుత ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరు అత్యంత దయనీయంగా ఉందని దుమ్ముగూడెం మండల సర్పంచ్‌లు ఆరోపించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీపీ రేసులక్ష్మిలకు శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ .. ప్రస్తుతం గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామాలు అభివృద్ధి పథకంలో నడిచే పరిస్థితి లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక ఉన్నతాధికారుల ఆదేశాలతో అప్పులు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాలలో అమలు చేస్తున్న తరుణంలో సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని వారు ఆరోపించారు. రాజకీయంగాఎదగాలనుకునే ప్రతి వ్యక్తి మొట్టమొదటి అడుగు సర్పంచ్ నుండి ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ ప్రజలకు సేవ చేస్తూ, ఎంపీ తదితర పదవులను అధిరోహించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో సర్పంచ్‌లు ఒత్తిడికి లోనయ్యె అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని వారు ఆరోపించారు. తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక బయట తిరిగే పరిస్థితి లేదని, ప్రతి నెల ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్ ఖర్చు, కరెంటు బిల్లులు, సిబ్బంది వేతనాలు, పంచాయతీ మెంటినెన్స్‌కు నిధులు సకాలంలో రాకపోవడంతో అప్పులు తీసుకువచ్చి మెయింటెన్స్ చేస్తున్నామని, ప్రస్తుత పరిస్థితులలో సర్పంచ్‌ల పరిస్థితి ధీనాతిధీనంగా మారిందని వారు ఆవేదన చెందారు. ఇలాగే కొనసాగితే గ్రామాల అభివృద్ధి వెనుకబడి ఈ ప్రభావం దేశఅభివృద్ధిపై పడుతుందని, భారతదేశం అభివృద్ధి చెందుతుందనే నాయకుల ఊదరకొట్టు ప్రసంగాలే తప్ప గ్రౌండ్ లెవెల్‌లో గ్రామాలలో అభివృద్ధి పంచాయతీ నిధుల కొరతతో వెనుకబడి పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దుమ్ముగూడెం మండల గ్రామపంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతా ళాలు, మంగళ ాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి

◆ **రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బండి సాంబయ్య**

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్09:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాని పై బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి నాగరాజు ఆధ్వర్యంలో ఖిల వరంగల్ తహసిల్దారుకు మెమారాడం అందించారు. ఈ సందర్భంగా బండి సాబయ్య మాట్లాడుతూ పైన పేర్కొన్న డిమాండ్స్ వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రత్యక్ష ఆందోళన కు కార్యాచరణ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఒక లక్షరూపాయల వ్యవసాయ రుణ మాఫి హామీ ని వడ్డీ తో సహ సంపూర్ణముగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన తెలంగాణ లో అమలు చేయక పోవడం వటన రైతులు తీవ్రంగా పష్టపోతున్నారు. వెంటనే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ప్రీమియం చెల్లించి ప్రధాన మంత్రి పసల్‌బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలనీ వడ్ల కొనుగోలు విషయం లో కేంద్రం మద్దతు ధర ఇచ్చి సహక రిస్తున్నా. నేటి వరకు పూర్తి స్దాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడమే కాక హమాలీ పైసలు కేంద్రం ఇస్తున్నా రైతుల వద్ద వసూలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పందించి హమాలీ చార్జీలు రైతులకు నష్టన జరగకుండా చూడాలనీ సరి అగు సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ తో వేలాది మంది రైతులు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుతున్నారు. ప్రభుత్వ తప్పిదానికి రైతులు



రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వస్తుందని వెంటనే ధరణి పోర్టల్ సమీక్షించి రైతుల ఇబ్బందులు తొలగించాలని బిజెపి కిసాన్‌మోర్చా రైతుల పక్షాన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యాక్షుడు సిద్దం నరేష్ కోశాధికారి డా. వన్నాల వెంకటరమణ రజకసెల్ కన్వీనర్ కోత్తపెల్లి రాజేష్ సోషల్ మీడియా ఐటి కన్వీనర్ ఆడేపు వెంకటేష్ 38వ డివిజన్ అధ్యక్షుడు ఎల్లబోయిన చంద్రమోహన్ 36వ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ వలస వినయ్ 39వ విడిజన్ ప్రధాన కార్యదర్శి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09:**
ముల్కనూరులోని సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం రోజున అంబ ేడ్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ హాజరై కేక్ కట్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటుకు కీలక పాత్ర వహించిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఎపప్పుడు రుణపడి ఉంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒద్దుల సంపత్ సీనాయర్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి బిసిసెల్ అధ్యక్షుడు పొన్నాల మురళి ఎస్సి సెల్ అధ్యక్షుటు తాళ్లపల్లి కిరణ్ చంద్రశేఖర్ గుప్తా చిట్టెంపల్లి ఐలయ్య మంగ రామచంద్రం ఘన బోయిన కొమురయ్య డబ్బా శంకర్ గోల్లపల్లి రవి కిసాన్ సెల్ నాయకులు ఉల్లాల రమేష్ మాడుగుల గోపి సమ్మయ్యసతీష్ రెడ్డి మాడుగుల యాదగిరి ఆనందం సదానందం గట్టు ప్రభాకర్ బొల్లంపల్లి క్రాష్ ఊదర రవి మాట్ల మొగలి యాకుబ్ యూత్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ చందు నాయక్ చిదురాల స్వరూప తదితరుతు పాల్గొన్నారు.

**ఐనవోలు,లో..**

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 76వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్రం కల సోనియా గాంధీ ద్వారానే నెరవేరిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి మొహమ్మద్ రఫీ,వర్దన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్తూరి సునిల్,ఎఫ్ఏసిఎస్ డైరెక్టర్ చిరంజీవి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్,జిల్లా యూత్ నాయకులు బొమ్మినేని రాకేష్‌రెడ్డి,మండల మైనార్టీ అధ్యక్షులు రహీమ్‌పాషా,ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య,నాయకులు భాస్కర్,రాజిరెడ్డి,పైండ్ల సంపత్,రాజు,సుమన్,మనుపటి రాజు,సారయ్య, శ్రీకాంత్, ప్రవీణ్,రమేష్, భరత్, కుమారస్వామి, రంజిత్,శ్రవణ ్, రాజయ్య, ఎల్లయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాటం చేసిన సిపిఐ

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09:**



భీమదేవరపల్లిలో నిరుపేదల ఇళ్ల స్దలాల కోసం భూ పోరాటం సిపిఐ కార్యకర్తలు నిర్వహించారు. శుక్రవారం రోజున మండల సిపిఐ కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూ పోరాట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కార్య బిక్షపతి హాజరై భీమదేవరపల్లి లోని 120 సర్వే నెంబర్ గల భూమిలో 500 నారుపేద మంది మహిళలతో జెండాలు పాతి భూ పోరాటం నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్రి బిక్షపతి మాట్లాడుతూ ప్రభూత్వ భూములను పేదలకు నివాస స్దలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలో డబల బెడ్ రూమ్స్ లబ్దిదారులకు న్యాయం జరగలేదని ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం భూమిలో మూడు లక్షలతో అన్ని సాకర్యాలు గల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమాంలో మహిళా సమైక జిల్లా కార్యదర్శి మ్చఆల తిరుపతి ఆదరి రమేష్ తరిగొప్పుల ఉమా భూపేష్ రామా మమత వెంకటమ్మ రచయిత భారతి పాల్గొన్నారు.

## మోటార్స్‌షోరూమ్ ప్రారంభించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
సాయిదుర్గ మోటార్స్ హంటర్ రోడ్ క్వాంటమ్ బ్యాటరీ టూవీలర్స్ షోరూం ప్రారంభోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్‌బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని రిబ్బన్ కట్‌చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆటో కార్మికుల పట్ల మానవత్వం చూపిన ఎమ్మెల్యే



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 09:**
బ్రతుకు జీవుడ అంటూ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించు కుంటు కాలం ఎల్లతీసుకుంటున్న ఆటో కార్మికుల పట్ల మానవత్వం చూపిన వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ .సంబందింత వివరాల్లోకి వెల్లితే గ్రేటర్ వరంగల్ 43,44 విడిజన్ల పరిధిలో ని సుమారు 70 మంది ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లు లేక ఇబ్బంది పడుతున్న విషయం తులుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేష్ సంబంధింత శాఖ అధికారులతో మాట్లాడి వర్దన్నపేట ఎమ్మెల్యే రమేష్ స్వంత ఖర్చులతో లైసెన్స్ ఫిజుచెల్లించి డ్రైవింగ్ లైసెన్స్ లు మంజూరు చేయించిన బీఆర్ ఎస్ పార్టీ వరంగల్ అరూరి వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్. ఈ సందర్భంగా మామునూర్ నాలుగవ బెటాలియన్ గ్రౌండ్ లో 70 మంది ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్దానిక కార్పొరేటర్ ఈదురు అరుణ అరుణవిక్టర్ విడిజన్ అధ్యక్షులు స్పందన్ గౌడ్ దొపతి జయపాల్ రెడ్డి డివిజన్ నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మల్లన్న దర్శనం నిలిపివేత

**ఐనవోలు,ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో నేటి నుండి 15వ తేదీ వరకు స్వామివారి దర్శనం నిలిపివేస్తున్నట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు శుక్రవారం తెలిపారు.స్వామివారికి సుధావలి వర్ణ లేపనం వేయడం జరుగుతున్నందున ఐదు రోజుల పాటు దర్శనం నిలిపివేయడం జరుగుతుందన్నారు.తిరిగి 16వ తేదీన దృష్టికుంభం కార్యక్రమం నిర్వహించిన తర్వాత స్వామివారి దర్శనం ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఇట్టి విషయాన్ని భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

## మాక్ ఎగ్జామ్ నిర్వహించిన యూత్ ఫర్ సేవా ప్రతినిధులు



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 09:**
యూత్‌ఫర్ సేవా వై.ఎఫ్.ఎస్ ఆధ్వర్యంలో హంటర్ రోడ్ లోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో 8వ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు కేంద్ర ప్రభుత్వ ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ ఈ నుల 18న ఉన్న స్కాలర్‌షిఫ్ పరీక్ష నమోదును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి వాసంతి పాల్గొని మాట్లాడుతూ విద్యార్దులకు పరీక్ష భయం పోగొట్టడానికి మాక్ ఎగ్జామ్ నిర్వహించడం అభినంద నీయమని యూత్‌ఫర్‌సేవా ప్రతి నిధులను అభినందించారు. నమూనా పరీక్ష విద్యార్దులకు ఎంతగానో ఉపయోగపడుతుందని యూత్‌ఫర్ సేవా ప్రతినిధులు ఇలింటివి ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. యూత్‌ఫర్ సేవా కో ఆర్డినేటర్ పొలాస మల్లికార్జున్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి 800 మ్దఇ విద్యార్దులు పాల్గొన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్కాలర్‌షిప్ సాధించిన వారికి నెలకు 1000 చొప్పున 9వ తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యేవరకు 48 వేల రూపాయల స్కాలర్ షిప్ వస్తుందని అన్నారు. ఈ పరీక్ష కోసం గత మూడునెలల నుంచి ఆన్లైన్ ఆఫ్లైన్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని 1300 మెటిరియల్ బుక్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కోచింగ్ ఇచ్చిన వారిలో బండారి రమేష్ శశికళాధర్ రవికుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వాలంటీర్లు యశ్వంత్ శ్రీనివాస్ సాత్విక్ భరత్ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన ర్యాలీ

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 09:**
నగరంలోని ప్రయివేట్ పాఠశాల విద్యార్దిని విద్యార్దులతో వరంగల్ శంభునిపేట ప్రాంతంలో శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ ఇన్సె పెక్టర్ బాబులాల్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్న పిల్లలు ఎట్టి పరిస్దితులలో మైనర్ డ్రైవింగు చేయాకూడదని మైనర్ డ్రైవింగ్ చేసి పోలీస్ వారిని పట్టుబడితే పేరెంట్స్ కి జైలు



శిక్ష పడుతుందని హెచ్చరించారు. పేరెంట్స్ డ్రైవింగ్ చేసే సమయంలో టూ వీలర్స్ హెల్మెంట్ పెట్టుకోవాలని ఫోర్‌వీలర్లు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. పై సూచనలను పిల్లలు వారి యొక్క పేరెంట్స్ తప్పకుండా పాటించే విధబెగా చూడాలని తేలిపారు. అనంతరం శంభూనిపేట జంక్షన్‌లో వాహనాదారులు హెల్మెట్‌లు ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అదేవిధంగా హెల్మెట్ లేని వారికి గులాబీ పువ్వులు ఇచ్చి హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్దులు ట్రాఫిక్ యస్ఐ రాజబాబు ప్రన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



పరకాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త
మాజీ ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. యువజన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండు సెంటర్‌లో కేక్ కట్ చేసి కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నలుబోలు క్రిష్ణయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల మనోభిప్రాయాన్ని మన్నించిన సోనియా గాంధీ ఆంధ్రలో పార్టీకి తీరని నష్టం జరుగుతుందని తెలిసి కూడా ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందని అన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో విధానాలతో ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని అన్నారు. ముఖ్యమంత్రి ఇస్తున్న హామీలు నేతి బీరకాయలో నెయ్యి మాదిరిగా మారాయని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు సోనియాగాంధీకి అవకాశం వచ్చిన దేశ్రశ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని తృణప్రాయంగా భావించారని చెప్పారు. సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షునిగా ఎన్నికైన ఖర్గే నాయకత్వంలో అడు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, ఎంపిటిసి బుర్ర దీపా దేవేందర్, చందుపట్ల రాజిరెడ్డి, బుర్ర రాజమౌళి, అబ్బా శ్రీనివాస్, బొచ్చు రాకేషన, జీవన్‌రెడ్డి, మచ్చ సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలక పాత్ర

### మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల డిసెంబర్ 9, ప్రభాతవార్త



దేశ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి కాలక పాత్ర పోషిస్తుందని అన్నారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారిన సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి సారంగపాణి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసిఆర్ అన్నారు. ఆయన నాయకత్వంలో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనందుకు భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో భారత దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి, పార్టీ నాయకుల కార్యకర్తల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, జడ్పిటిసి చిలువేరు మొగిలి, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నరాయకులు అనుబంధ సంఘాల నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఆకుల రాంబాబు

పరకాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా రైతులకు చేసిన మేలు ఏమి లేదనీ బిజెపి కేసిఆర్ మోర్చా అధ్యక్షుడు ఆకుల రాంబాబు అన్నారు. శుక్రవారం బిజెపి నేతలతో కలిసి ఆర్‌డీవో రాముకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తున్నామని గొప్పలు చెప్పడమే కానీ అది సక్రమంగా అందరికి అందడం లేదన్నారు. ఏ ఒక్క రైతుకు రుణమాఫీ జరిగింది లేదనీ, రైతులకు రైతుబంధు ఇస్తున్నామని చెప్పి రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఇచ్చే సబ్సిడీలను అన్నిటినీ రద్దు చేయడం జరిగిందనీ, రైతులకు సబ్సిడీపై డ్రిప్పరికరాలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు ఇవన్నీ అందేవన్నారు. ప్రస్తుతం అన్నిటినీ రద్దు చేసి రైతు బంధు ఇవ్వడం వల్ల రైతులకు నష్టమే జరుగుతున్నది అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కేంద్రం కల్పించి సహకరిస్తున్న నేటి వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడమే కాక హమాలీ పైసలు కేంద్రం ఇస్తున్న రైతుల వద్ద వసూళ్ళు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్, మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పెంకిటిల్లు దగ్ధం

పరకాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సూదమల్ల సాంబయ్య పెంకుటిల్లు పూర్తి దగ్ధమైంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రెక్క ఆడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన సుదమల్ల సాంబయ్య కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం పనుల నిమిత్తం వెళ్లగా సాంబయ్య భార్య ఉదయం దేవుడికి దీపం పెట్టి కూలి పనులకు వెళ్లగా ప్రమాదవశ్యాత్తు నిప్పు అంటుకొని ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. నిరుపేద కుటుంబానికి చెందిన సాంబయ్య కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఇంటిలో యాభైవేల నగదు, భూమి ఒరిజినల్ పత్రాలు కాపోయాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల వారు ఇల్లు కాలిపోవడం చూసి ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే వారు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని మండలను ఆర్పారు. అప్పటికే ఇల్లు మొత్తం నేలమట్టం అయింది. కుటుంబ సభ్యులు రోదిస్తూ మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## పతి పల్లెలో..నిరుద్యోగులు

(పరకాల-ప్రభాతవార్త)

నిరుద్యోగం ఒకవైపు,నిలువ లేని నిరుపేదలు మరోవైపు ఉపాధి అవకాశాలు లేక ఎండమావుల్లాంటి వాగ్దానాలతో భ్రమలో బ్రతుకుతున్న అభాగ్యులేందరో.ఉద్యోగాలు రాక 57 ఏళ్ల నిండిన వారికి సైతం ఆసరా పెన్షన్ అందిస్తామంటే ఆశతో నిరీక్షిస్తున్నారు.అయినా వారేరి వీళ్లని ఆదుకునేటోళ్లు అని పల్లె ,పట్టణ జనం ఆక్రోశిస్తున్నారు.వృద్ధులకు అభాగ్యులకు గతంలో నుంచే పింఛన్లు అందుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రాకముందు నిరుద్యోగ భృతి రూ 3116 లు అందిస్తామని చెప్పింది.దీంతో పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగులు హామీని నమ్మి వంచనకు గురయ్యారు.రెండు పడకల ఇళ్ళు అంటే నమ్మారు.నామ్ కే వాస్తే అన్నట్లు కొందరికి మాత్రమే అదృష్టం దక్కింది.సంహపంక్తి భోజనానికి పిలిచిన ఆహ్వాన దాత సకుటుంబంగా రావాలని ఆహ్వానించి ప్రసాదం తక్కువ అన్న చందంగా కొందరికి మాత్రమే తినిపించడం భావ్యమా అని నిలదీస్తున్నారు.పాలకవర్గానికి అది సవాల్‌గా మారింది.ఇది ఇలా ఉంటే తదనంతరం ఆసరా పెన్షన్ కోసం వయస్సు ను 57 ఏళ్లకు తగ్గించారు.దానితో ఆ వయోపరిమితి ఉన్న వారందరూ దరఖాస్తులు చేసుకుంటే పరకాల ప్రాంతంలో ఒక్కరికి మంజూరు కాలేదు.తిరిగి ఇటీవల బడ్జెట్లో 57 ఏళ్లు నిండిన వారికి ఆసరా పెన్షన్ అందించడానికి 2022-2023 సంవత్సరంలో బడ్జెట్లో 57 ఏళ్లు వారికి ఆసరా అందించడానికి నిధులు కేటాయింపు చేపడుతున్నట్లు ప్రకటించారు.రెండు పడకల పంపిణీ, నిర్మాణం ప్రహసనంగా మారడంతో జాగా ఉంటే ఇల్లు కట్టుకోవడానికి రూ.3 లక్షలు అంటూ డ్రగ్ లాంటి హామీ విసిరారు .ముఖ్యంగా యువత, నిరుద్యోగులే రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారనున్నారనే అంతర్గత రహస్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం పడుతున్నారు.

## పరకాలలో వాహనాల తనిఖీలు

పరకాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పరకాల పట్టణంలో ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులు రహదారి నియమాలపై ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించిన ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనిలో భాగంగా సిపి రంగనాథ్ ఆదేశాల మేరకు పరకాల పోలీసులు శుక్రవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ పుల్యాల కిషన్ మాట్లాడుతూ మోటర్ రూల్స్ విరుద్ధంగా వాహనాలు నడిపిన గాని హెల్మెట్ లేకపోయినా గాని చలానాలు విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను పూర్తి చేయాలని తెలియజేశారు. వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్ లేకపోయినా నెంబర్ ప్లేట్ మీద ఎటువంటి గీతలు కానీ రాతలు గానీ ఉన్న సహించేది లేదన్నారు. నెంబర్ ప్లేట్‌పై హోదాల రాసిన స్టిక్కర్లు ఉంటే సరైన పర్సనల్ గుర్తింపు కార్డులు చూపించాలన్నారు. వెహికల్ నెంబర్ ప్లేట్‌పై ఎటువంటి హోదాలు స్టిక్కర్లు రాయకూడదన్నారు. మోటార్ వాహన చట్టాలను ఎవరైనా అతిక్రమించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం



మొగుళ్లపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలకేంద్రంలో సహచట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేఖ దినోత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సహచట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ హజరై మాట్లాడారు. అవినీతి లేని సమాజంను నిర్మించడం మన హక్కు అవినీతి అంతం మన పంతం కావాలన్నారు. సహ చట్టం జిల్లా కార్యవర్గ సభ్యులు బూర ముక్తేశ్వరు, కొమురయ్య, రాజు, రాజేష్, మల్లేష్, క్రాంతి కుమార్, ప్రవీణ్, సురేష్, రమేష్, ఐలయ్య, రాము, లక్ష్మణ్, వీరన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బాద శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఉపసర్పంచ్ బాద సారయ్య, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, ముదిరాజ్ సర్పంచ్ బోయినికుమార్, పార్టీ ముఖ్య నాయకులు, ఈదులకంటి మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ సంబరాలు చేసుకున్న టీఆర్‌ఎస్‌వి విద్యార్థి విభాగం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కేయూ మొదటి గేట్‌లో టీఆర్ ఎస్‌వి కేయూ ఇన్‌చార్జి జెటి రాజేందర్ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ ను భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్)గా ఆవిర్భావం సందర్భంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి టీఆర్ ఎస్‌వీ సీనియర్ నాయకులు పాలమా కుల కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శరత్‌చంద్ర, కెయు టీఆర్‌ఎస్‌వి ఇన్‌చార్జి జెట్టి రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రంజిత్‌కుమార్, సుమన్, మోతె రాజు, విష్ణు, వీరు, నాగరాజు, రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీఈడీ పరీక్షలను పరిశీలించిన



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బీఈడీ రెండవ సెమిస్టర్ పరీక్షల తీరుతెన్నులను రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో కలిసి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి నగరంలోని లాల్ బహదూర్ కాలేజీలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

## 28న కేయూ డిగ్రీ మూడు, ఐదవ సెమిస్టర్ పరీక్షల టైం టేబుల్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
కేయూ డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల టైం టేబుల్‌ను గురువారం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా విడుదల చేశారు. మూడవ సెమిస్టర్ పరీక్షలు డిసెంబర్ 28వ తేదీ మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య, ఐదవ సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 28వ తేదీ ఉదయం 9గంటల నుంచి 12గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

## ఘనంగా ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యఓఉలు మాచర్ల ప్రభాకర్ పాల్గొని కేక్ కట్ చేసి బానసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సరికొండ కృష్ణారెడ్డి, పెండ్లి మహేందర్‌రెడ్డి, ఒల్లెంగాల యాదగిరి, గబ్బెట బాబు, ఇల్లందుల భగవాన్, అయితె ఉప్పలయ్య, మచ్చ నీలయ శ్రీనివాస్ వెంకన్న, నెంబర్ వెంకన్న, రవి, కుంట రాజు, ఫిరోజ్ ఖాన్, ఎల్‌ఐసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిట్యాలలో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
కాంగ్రెస్ జాతీయ నాయకురాలు, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతి, ఎంపిటీసీ అనిల్, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్, మహిళ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, సీనీయర్ నాయకులు అంకూష్, రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, మూల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, చిలుముల రాజమౌళి, సారన్న, బుర్ర రఘు, సృజన్, సాంభ శివుడు, బొట్ల రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషన్ క్షమాపణ చెప్పాలి



**- అమ్మ అశోక్**

**శాయంపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ మాట్లాడుతూ తెరాసను భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన లేఖలో పార్టీ ఆఫీస్ అడ్రస్‌ను ఆంధ్రప్రదేశ్‌గా పేర్కొనడం బాధాకరమని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ అన్నారు. తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లు అవుతున్నదని ఇప్పటికీ అనేక రంగాల్లో నంబర్ వన్ స్థానంలో ఉందని, అయినా కేంద్ర ఎన్నికల సంఘం మాత్రం లేఖలో హైదరాబాద్‌ను ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రస్తావించడం సరికాదని అన్నారు. ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేక ఏమరపాటువల్ల జరిగిందా అనేది ఈసీ వెల్లడించాలని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు.

## దివ్యాంగ మిత్రులకు శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 09:**
గ్రేటర్ వరంగల్ ఎల్.బి.నగర్ లోని మైనారిటి కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర వ్యాప్త దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం ఉదయం 11 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అంజీమ్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ తూర్పు శాసన సభ్యులు నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నన్నపునేని నరేందర్ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ వాసుదేవారెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ర్నాష్ట వ్యాప్తంగా ఉన్న వివిధ దివ్యాంగుల సంఘ బాధ్యులు ముఖ్య నాయకులు అధ్యక్షులు హాజరుకానున్నారు. ఈ క్రమంలో దివాంగ్య మిత్రులు ఎవరు అన్యతా భావించకుండా ఇదే ఆహ్వాన పిలుపుగా భావించి అధిక సంఖ్యలో ఈ సభ కు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేసారు.

## పర్వతగిరిలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
పర్వతగిరి మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అధ్యక్షతన నూతనంగా నిర్వహించిన జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌కుమార్, పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, పిన్నింటి సునిల్‌రావు, మాసాని సువర్త, ఇస్లావత్ సావిత్రి, కోసం రాంచందర్, కందికట్ల రాజేందర్, కందికట్ల అనిల్, కొమ్ము రమేష్, నరకుడు రవీందర్, లావుడియా లచ్చునాయక్, బంధలా వెంకన్న, బిక్షపతి, భాస్కర్, నారెండ్ల సంతోష్, మాసాని బిక్షపతి, పూర్ణచందర్, సావిత్రి వెంకన్న, దేవేందర్, కొత్తూరి రవి, అశోక్, శంకర్, మల్లేశం, వెంకట్, స్వామి, జంగా మల్లేషం, అజయ్, అనిల్, బొట్ల వెంకన్న, లోతుల వెంకన్న, పాల్గొన్నారు.

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ నేతలు

**పర్వతగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
డిల్లి జంతర్ మంతర్ వద్ద శుక్రవారం జరిగిన ధర్నాలో నేషనల్ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుక్పాల్‌సింగ్ కైరాతో పాటు తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, నేషనల్ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోంపల్లి దేవేందర్‌రావులు, జిల్లాల అధ్యక్షుల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## తెలంగాణ కలను సాకారం చేసిన మహానీయురాలు సోనియా

**-గండ్ర సత్యనారాయణ**



**శాయంపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :**
ఆరు దశాబ్ధాల తెలంగాణ కలను సాకారం చేసిన మహానీయురాలు సోనియాగాంధీ అని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు కొనియాడారు. శుక్రవారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శాయంపేట మండలకేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండ్ర సత్యనారాయణరావు హాజరై కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం మహిళలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోనియాగాంధీ భారత ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ తృణప్రాయంగా భావించి త్యాగం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని తెలిపారు. సమాజంలోని ప్రతీ పేదవారికి చదువు అందించాలని విద్యాహక్కు చట్టాలతోపాటు మరెన్నో చారిత్రాత్మక చట్టాలను చేయడంలో సోనియాగాంధీ కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు బుజ్జన్న, రవి, భాస్కర్, గ్రామనాయకులు సుధాకర్, యూత్‌నాయకులు కట్టయ్య క్రాంతి, సతీష్, రాజేందర్, కాంగ్రెస్‌పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జయముఖిలో క్రీడా పోటీలు ప్రారంభం

**చెన్నారావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ క్రీడాపోటీలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఫార్మసీ కళాశాలలు ప్రతిష్టాత్మకంగా ఈ ఏడాది నిర్వహిస్తున్న గ్యాలన్స్ ట్రోపీ క్రికెట్ పోటీలను కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి ప్రారంభించారు. ఇందుకోసం కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ ఫార్మసి కళాశాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు ఎంతో ఉత్సాహాన్ని చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. అంతేగాక స్నేహ భావాన్ని చాటుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల బాధ్యులు, అధ్యాపకులు, డాక్టర్ వాసుదేవామూర్తి, లోకనాథరావు, డాక్టర్ శ్యామ్, డాక్టర్ మనీష్, సైతాన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు





**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
పట్టణంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు ఒర్సు తిరుపతిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి విద్యార్థులు, సబ్బన్న వర్గాల పోరాటానికి గుర్తింపునిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర తెలంగాణలో అంతరించిపోతుందని తెలిసిన ప్పటికి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని అయినప్పటికి ఎనిమిది సంవత్సరాలు గడిచిన కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు విభజన చట్టాలను నేటి వనరుల వినియోగాన్ని అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్, చింతల సాంబరెడ్డి, కర్నాటి పార్వతమ్మ, ఎలకంటి విజయ్‌కుమార్, నూనె పద్మ, ఇస్లావత్ పద్మాబాయ ఇ, ఆడెపు రమాదేవి, తుమ్మలపల్లి సందీప్, బొంత రంజిత్ పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన ఘనత సోనియాగాంధీదే నంటూ ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సదయ్య, మైనార్టీ సెల్ అద్యక్షుడు అమిరోద్దిన్, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు బండి హరీష్, ఉపాధ్యక్షులు శ్రావణ్‌కుమార్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, ఆవుల రాములు, నర్సునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలు అంబేద్కర్ సెంటర్లో ఘనంగా జరిగాయి. సోయిగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, రావుల హరీష్‌రెడ్డి, బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, మల్లిక్‌యాదవ్, రాచకొండ రఘు, గై.లక్ష్మణ్, కుసుమ చెన్నకేశవులు, ఎడ్ల వెంకన్న, రావుల మైపాల్‌రెడ్డి, బోడ శ్రీకాంత్, ఈదునూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పేలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల జాడి అచ్యుతం, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్జి శ్రీనివాస్, అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య, మండల నాయకులు, గట్టి సారంగపాణి, ముసుకు మోహన్, ఈసం నర్సయ్య, కాదురా సారయ్య, మక్కా రమేష్, కొత్త ఉప్పలయ్య, నర్సయ్య, మక్కా దేవి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండల కేంద్రంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, నల్లఎ బల్లి, చరణ్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఎస్సీ సెల్ జిల్లా కో కన్వీనర్ బూంపల్లి శ్రీనివాస్, మేడపల్లి ఎంపిటిసి మాలోతు అంజలి పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండలంలోని గిర్నిబావిలో కాంగ్రెస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు ఆధ్వర్యంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వలుస రాంమూర్తి, ఆవుల నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, నరేష్, గిన్నెస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు



**నెక్కొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
వైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమంత్‌కుమార్‌కు సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. ఇక్కడ వైద్యాధికారిగా పనిచేస్తున్న సుమంత్‌కుమార్ ఇటీవలే పీజీ వైద్య విద్య కోసం నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జాయిన్ అయ్యారు. ఈ మేరకు ఆరోగ్య కేంద్రం సిబనంది ఆశా కార్యకర్తలు వైద్యాధికారికి శాలువా కప్పి వీడ్కోల సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుదన్‌సింగ్, డాక్టర్ పద్మశ్రీలు హాజరయ్యారు. అంతకు ముందు వీరు వైద్య ఆరోగ్య కార్యకర్తలపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు స్రవంతి, నగేష్, సూపర్వైజర్లు, మనోజ, రాజు, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, స్టాఫ్ నర్సులు సునీత, దివ్య, సిబ్బంది, అరుణ, యాదమ్మ, వినోద తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో టోల్‌గేట్ ఏర్పాటుకు చర్యలు

### -ఎంపిపిల ఫోరం అధ్యక్షుడు విజేందర్

**చెన్నారావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
చెన్నారావుపేటలో మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో టోల్ గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట నుండి చెన్నారావుపేట మీదుగా నెక్కొండ మార్గంలో రోజు రోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందన్నారు. భారీ నుండి అతి భారీ వాహనాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయన్నారు. రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా పలు చోట్ల రద్దీ మూలంగా ద్వంసం అవుతున్నాయన్నారు. రహదారుల అభివృద్ధి మరమ్మత్తుల కోసం తాము ముందుకు వచ్చామన్నారు. మండల పరిషత్ తీర్మాణం ద్వారా ప్రధాన రహదారిపై త్వరలోనే టోల్‌గేట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వీటి ద్వారా వచ్చే డబ్బులను రహదారులకే కేటాయిస్తామన్నారు. దీనిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వాహనదారులు కాని ప్రజలు కాని ఈ నెల 19 లోపు తమ కార్యాలయంలో వెల్లడించాలన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచనల మేరకు శుక్రవారం నర్సంపేట పట్టణంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటన్‌నారాయణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాభోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ ముఖ్య భూమికి పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, దుగ్గొండి ఎంపిపి కాట్ల భద్రయ్య, రెండో వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు, జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మల్లేషం, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, అధ్యక్షులు పోతరాజు బాబు, బీరం నాగిరెడ్డి, హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మినారాయణ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరు స్వామి, నాయకులు దండిగ రమేష్, మోడం రామకృష్ణ, సుందరగిరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## తేమా తాలు పేరుతో కొనుగోలు కేంద్రాల్లో దగా మోసం

### ధాన్యం కాంటాలను పరిశీలించిన ఎంసిపిఐయు నాయకులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
తేమా తాలు పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రా లలో నిర్వాహకులు రైతులను దగా చేస్తున్నారని ఎంసిపిఐయు, ఏఐకేఎఫ్ నాయకులు ద్వజమెత్తారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆ పార్టీల నాయకులు సందర్శించారు. కొనుగోలు కేంద్రాలు, ధాన్యం కాంటాలు ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకొని రైతులతో అడిగి వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆ సంఘాల బాద్యులు జన్ను రమేష్, నాగెల్లి కొమురయ్యలు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో అడుగడుగునా అడ్డంకులే ఉన్నాయన్నారు. వరి కోసేది మొదలుకొని ధాన్యం అమ్మేవరకు రైతులను మోసం చేస్తున్నారన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టి తూర్పార పట్టిన అందులో తాలు తేమ ఉందంటూ కుంటి సాకులు చెబుతున్నారన్నారు. దీని వల్ల ఒక్కో రైతు కిలో నుండి రెండు కిలోల చొప్పున నష్ట పోవాల్సి ఉంటుందన్నారు. అంతేగాక ధాన్యం మిల్లర్లకు తరలించడంతో ఎన్నో ఇబ్బందులు అవుతున్నాయన్నారు. దీనికి తోడు మిల్లర్లు మరోసారి రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే ధాన్యం డబ్బులు నేరుగా రైతులు ఖాతాల్లో పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మొర్రి శ్రీను, రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, గోరేమియా, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**చెన్నారావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన పున్నం లచ్చులు అనే వృద్ధుడు శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫిలు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సిద్దార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, చాపర్తి రాజు, కోనాపురం నర్సయ్య, సిద్దార్థ గురుకులం సిబ్బంది లక్క రాజు తదితరులు ఉన్నారు.

## చెన్నారావుపేటలో టోల్‌గేట్ ఏర్పాటుకు చర్యలు

### -ఎంపిపిల ఫోరం అధ్యక్షుడు విజేందర్

**చెన్నారావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
చెన్నారావుపేటలో మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో టోల్ గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట నుండి చెన్నారావుపేట మీదుగా నెక్కొండ మార్గంలో రోజు రోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందన్నారు. భారీ నుండి అతి భారీ వాహనాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయన్నారు.దీనిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వాహనదారులు కాని ప్రజలు కాని ఈ నెల 19 లోపు తమ కార్యాలయంలో వెల్లడించాలన్నారు.

# గంపోనిపల్లిలో దుప్పట్లు పంపిణీ

__వెంకటాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :__

వెంకటాపూర్ మండలంలోని గంపోనిపల్లి గ్రామంలో నిరుపేద గిరిజనులకు మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) భూక్య దేవ్‌సింగ్ శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని 60 కుటుంబాలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామస్తులకు 2023 నూతన క్యాలెండర్‌ను అందజేయడంతో పాటు 200 మందికి జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు చల్ల షర్మిల మాట్లాడుతూ నాది నా కుటుంబం అనుకునే ఈ రోజుల్లో ములుగు నియోజకవర్గంలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పోటీ పరీక్షలకు పుస్తకాలు అందజేయడం ఆయన ఔదార్యానికి అద్దం పడుతుందని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ షర్మిల, తిరుపతి, సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, కుమార్ పాడియా, సభ్యులు చందర్, విజయ్, రవికుమార్, గ్రామ పెద్దలు రామచంద్రయ్య, కనకయ్య, కొమురయ్య, మల్లయ్య, గంప లక్ష్మీ, మమత, ప్రమీల, వనిత, రజితలతో పాటు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.



# వెంకటాపూర్ ఓపెనింగ్ కాస్ట్ మైనింగ్‌ను వెంటనే రద్దు చేయాలి

**కిసాన్ సంఘ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ ల్యాగల శ్రీనివాస్**

**అఖిల భారత కిసాన్ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి**

__వెంకటాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :__

వెంకటాపూర్‌లో ఏర్పాటు చేస్తున్న ఓపెనింగ్ కాస్ట్ మైనింగ్ ను వెంటనే రద్దు చేయాలని కిసాన్ సంఘ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ ల్యాగల శ్రీనివాస్, అఖిల భారత కిసాన్ జాతీయ సభ ఉపాధ్యక్షులు సారంగపల్లి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పచ్చని పంటలు ప్రక్కన అడవులకు నెలువుగా ఉన్న ఊరు ములుగు, వెంకటాపూర్ చట్టూ 50 చిన్న పెద్ద కుంటలు, చెరువులు ఉన్నాయని తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో సన్నకారు రైతు బిడ్డలు వరి పంట, పత్తి, కంది, మొక్కజొన్న మిర్చి, కొంత మంది రైతులు కూరగాయలు పండించుకొని బ్రతుకుతున్నారని అన్నారు. వెంకటాపూర్, ఎల్లారెడి పల్లి, నల్లగుంట, గంపోనిపల్లె, లింగాపూర్, జవహర్ నగర్, నందిపాడు గ్రామాల్లో నిరుపేద సన్నకారు రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన చెందారు. 800 ఏళ్ల ప్రపంచ చరిత్ర కలిగిన రామప్ప దేవాలయం, 10 వేల ఎకరాల ఎకరాలకు సాగునీటిని అందించే రామప్ప సరస్సుకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పేరుతో ప్రకృతి విధ్వంసం పర్యావరణాన్ని నాశనం చేసే మైనింగ్ వద్దని వారు పేర్కొన్నారు.

# గంగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-రైతుల కోసమే ఈ కేంద్రలను ప్రారంభించింది**

**-ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ**

**-గ్రామైక్య సంఘం వివో సుశీల నిర్వహణ**

**-సర్పంచ్ నాగేశ్వరావు సూచన**

__తాడ్వాయి, ప్రభాతవార్త :__

మండలంలోని గంగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామైక్య సంఘం వివో గవ్రబోయిన సుశీల నిర్వహకురాలుగా ఉంటుంది. గ్రామ సర్పంచ్ గవ్రబోయిన నాగేశ్వరావు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్‌లో గంగారం, ఇమ్మడిగూడెం, అన్నారం, ఎస్టీ కాలనీ రైతులందరూ ధాన్యాన్ని ఈ కేంద్రంలోనే విక్రయించాలని అన్నారు. ప్రభుత్వం మద్దతూ ధర ప్రకటించిందని రైతులు ఈ కేంద్రంలో విక్రయించి లబ్ధి పొందాలని అన్నారు. బయట దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు అన్నారు. రైతుల సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సంఘాన్ని మంజూరు చేశారని అన్నారు. ఇందుకు గాను ఐకేసి ఏపీఎం లక్ష్మీదుర్గా, సీసీ మంకిడి సుజాత కృషి మరువలేనిదని అన్నారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే ఏపిఎం దృష్టికి తీసుకువెళితే పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గౌరబోయిన బిక్షపతి, గంజి రాంరెడ్డి, సురబాక బిక్షపతి, ఎలం విక్రమ్, నర్సంపురం సర్పంచ్ మకిండి నర్సింహస్వామి, కుమారి బాలయ్య, భోలగాని శ్రీనివాస్, ఈసం అశోక్, గంజి అంజిరెడ్డి, మహిళా పొదుపు సంఘుల మహిళాలు, బెల్లంకొండ రోషయ్య, బెల్లంకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంతో రైతులు లబ్ధిపొందాలి

**-ఐకేపి ఆధ్వర్యంలో కటాపురంలో కొనుగోలు కేంద్రం**

**-రైతుల దళారులను ఆశ్రయించి మోసపొవద్దు**

**-సర్పంచ్ పి.గౌరమ్మ సూచనలు**

__తాడ్వాయి,ప్రభాతవార్త :__

మండలంలోని కాటాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచారు. ఐకేపి ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ పి.గౌరమ్మ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు సద్వినియోగం చేసుకోవాలని, కాటాపురం, బిస్తగుంపు, ఐలాపురం, ఎస్సీ కాలనీ, తరకవాడ ఏరియాలలోని రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. అంతేకాకుండా తాడ్వాయి మండలంలోనే కాటాపురం పెద్ద గ్రామం అయినందున వరి ధాన్యం పండించేది ఈ గ్రామంలోనే ఎక్కువగా ఉన్నందున రైతులకు అనుగుణంగా ధాన్యానికి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. గత ఏడాది పొల్చుకుంటే ఈసారి ఖరీఫ్ సీజన్‌కు ధర పెంచిది అన్నారు. రైతులు గమనించి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్నాటి రాంమూర్తి, మెడిశెట్టి పురుషోత్తం, పులి రవి, గడ్డం రాములు, రంగు సత్యం, కో ఆపషన్ మెంబర్ దిలవర్‌ఖాన్, ఎండి.మూజఫార్ హుసేన్, ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ, ఎండి.కలీల్, మెడిశెట్టి మనోహర్, వార్డు మెంబర్ మెడ్డిశెట్టి సమ్మయ్య, బందెల తిరుపతి, ఎక్స్ ఎంపీటీసీ దానుక నర్సింహరావు, పల్లెర్ల గోవర్ధన్, పాలకుర్తి కజాన్న, అబ్బు పుల్లయ్య, పొదుపు సంఘం మహిళలు, పల్లెర్ల రాణి, వివో సంఘం అధ్యక్షురాలు ధనలక్ష్మి, పాలకుర్తి రోజా, నర్సపురం సర్పంచ్ మంకిడి నర్సింహస్వామి, ఏపీఎం లక్ష్మిదుర్గార, సిసి మంకిడి సుజత పాల్గొన్నారు.



# ఇటీవల వచ్చిన వార్తలు అవస్తవం

**జిల్లా ఉపాధ్యక్షుడు సీతారామరాజు**

__వాజేడు, ప్రభాతవార్త :__

ఇటీవల వచ్చినటువంటి వార్తలు అవస్థవమని బిజేపీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు దంతులూరి సీతారామరాజు అన్నారు. శుక్రవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండల కమిటీ ప్రమేయం లేకుండా సొంత స్వలాభం కోసం, పదవి వ్యామోహాతి కోసం కొందరు వర్గ పోరు విబేధాలు సృష్టిస్తున్నారని, మండల కమిటీకి సంబంధం లేకుండా అవాస్తవాలను వాస్తవాలుగా మలిచి మండలంలో లేని విభేదాలను సృష్టిస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను చేస్తున్నప్పటికి జిల్లా జిల్లా కమిటీకి తప్పుడు ప్రచారం ఇస్తూ లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కార్యకర్తలందరూ మండల అద్యక్షుడి వెంట ఉన్నారని, భారతీయ జనతా పార్టీ ఏ కార్యక్రమాలు అయినా పార్టీ సిద్ధాంతాల ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడి సమక్షంలో జరుగుతాయని అన్నారు. మేము అంతా కలిసి మెలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇకపై ఎవరైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడుకుండా ఉన్నా వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షులు కందుల రాంకిషోర్, వాజేడు మండల సొసైటీ డైరెక్టర్ గిరిజన మోర్చా కుర్సం కృష్ణమూర్తి, జిల్లా సభ్యులు యాలం సుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు కారం ఆనంద్, రేపకుల శివ, శేషు, కంపెళ్ల ప్రభాకర్, యువమోర్చా పెద్ది జగపతి, మండల మహిళా మోర్చా బొల్లె పార్వతి, బూత్ అధ్యక్షులు వినోద్ పాల్గొన్నారు.



## ములుగు వార్త

# పత్తి పంటను పరిశీలించిన డిఏఓ

__ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :__

ములుగు మండలంలోని పత్తిపల్లి గ్రామంలోని పత్తిపంట క్షేత్రాలను మండల వ్యవసాధికారి సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ పరిశీలించారు. రహదారి సరిగా లేని చోటికి ఏఓ బైక్ నడుపుతుండగా డీఏఓ వెనుక కూర్చొని పత్తి పంట క్షేత్రం వద్దకు వెళ్లి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. 30 కిలోల యూరియా 15 కిలోల మ్యూరేట్ పొటాష్ ఒక ఎకరాకు వేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఏఈఓ రవి, రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియమ్మ

__స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు9 ప్రభాతవార్త :__

స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జుకు కుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్‌చేసి ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ అరవై ఏళ్ల తెలంగాణ ప్రజలబాధను అర్థం చేసుకుని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని అన్నారు. అలాగే పుట్టినరోజు సందర్భంగా గెలుపును బహుమతిగా ఇచ్చిన హిమాచల్‌ప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, కోఠి, నక్కపాపయ్య, రాజయ్య, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, రాజు పాల్గొన్నారు.



# శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

__బచ్చన్నపేట, డిసెంబరు9 ప్రభాతవార్త :__

మండలంలోని బండనాగారం మాజీ సర్పంచ్ కొప్పురపు శ్రీనివాస్‌రెడ్డి తల్లి కొప్పురపు జనాభాయి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్దారెడ్డి, బచ్చన్నపేట ఎంపీటీసీలు బాలకిషన్, సర్పంచ్ శివరాత్రి, రాజ నర్సు, మాజీ సర్పంచ్‌సుధాకర్‌రెడ్డి, దేవయ్య, కారోబార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పంబారట్టు

## నర్సంపేటలో మార్మోగిన అయ్యప్ప శరణుగోష

## కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో నిర్వహిస్తున్న 22వ మండల పూజా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పంబారట్టు కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దాతగా ఉండి. కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమం గణపతి హోమం, అష్టాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు నిర్వహించి స్వామివారిని రథానికి తెచ్చి ఊరేగింపుగా బయల్దేరారు. అయ్యప్ప దేవాలయం నుంచి ప్రధాన రహదారి గుండా మంగళ వాయిద్యాలతో సాంప్రదాయ సంగీతంతో కేరళ పంచ వాయిద్య బేరీ నాథాలతో స్వాముల శరణుగోశతో చిత్ర విచిత్ర నృత్య విన్యాసాలతో వేద పండితుల వేద గోశతో రథ, గజ, చతురంగ బలగాలతో మహిషీఖీంకారాలతో ఊరేగింపుగా బయల్దేరారు. అయ్యప్పస్వాముల నినాదాలతో నర్సంపేట పట్టణం అయ్యప్పస్వాముల నినాదాలు అయిన స్వామియే శరణమయ్యప్ప ద్వనులతో నర్సంపేట మార్మోగింది. స్వామి ఊరేగింపుగా బయల్దేరడంతో పట్టణ ప్రజలు నీరాజనాలు అందుకున్నారు. శ్రీమాన్ శ్రీ వెంకటేష్ శర్మ గురుస్వామి నేతృత్వంలో స్వాముల ఆనంద హేలీలతో పంపానదిని తలపించే విధంగా కదిలిరావడంతో తటాక తరంగం, అఖిలాండ కోటి, బ్రహ్మాండ నాయకున్ని ప్రజలు నీరాజనాలు అందించారు. ఇక్కడి నుంచి బయల్దేరి మాదన్నపేట చెరువులో అయ్యప్ప స్వాముల గంబీర స్వారంతో దిక్కులు దిక్కటిల్లేలా మంత్రోచ్చరణలతో గరుత్మంతుని ఆశీర్వాదంతో అయ్యప్పను అష్టాభిషేకం, పుష్పాభిషేకం చేయించారు. అనంతరం మాదన్నపేట చెరువు కట్టపై పంబాసద్ది కార్యక్రమంలో భాగంగా మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు మాదారపు చంద్రశేఖర్, చకిలం కృష్ణమూర్తి, చింతల నరంజన్‌లతో పాటు జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఏసీపీ సంపత్‌రావు పలువురు గురుస్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## గ్రంథాలయాన్ని ప్రారంభించిన అడీషనల్ కలెక్టర్



**రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
మండలంలోని తీర్మాలయాపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు గ్రంథాలయాన్ని శుక్రవారం అడీషనల్ కలెక్టర్ శ్రీవత్స కోట, ఎంపిపి జినుగు అనిమిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జీ.కిషన్, ఎంపివో తుల రామ్మోహన్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపసర్పంచ్ గుడి యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వాసపాక కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ బోటనీ విభాగ పరిశోధకురాలు వేమిరెడ్డి భవానికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**



కేయూ బోటనీ విభాగ పరిశోధకురాలు వేమిరెడ్డి భవానికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ వేమిరెడ్డి భవాని "స్క్రీనింగ్ ఆఫ్ ఫంగల్ ఎండోఫైట్స్ అసోసియేటెడ్ విత్ ట్రీస్ స్పెసిస్ ఆఫ్ త్రిఫల, అన్ ఆయుర్వేదిక్ ఫార్ములేషన్ ఫర్ బయో యాక్టివ్ మెటాబోలిటిస్" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో పూర్తిచేశారు. ఖమ్మంకు చెందిన డాక్టర్ వేమిరెడ్డి భవాని ప్రస్తుతం బీసీవెల్ఫేర్ డిగ్రీ కాలేజి నాగార్జునసాగర్‌లో బోటనీ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ వేమిరెడ్డి భవానిని పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## రామచందర్ జాటోత్‌కు డాక్టరేట్..

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9ప్రభాతవార్త :**



కేయూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధకుడు రామచందర్ జాటోత్ కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రామచందర్ జాటోత్ "నావెల్ ఎనర్జీ ఎఫిషియంట్ మాక్ ప్రోటోకాల్స్ టు ఇంప్రూవ్ ద పర్‌ఫార్మెన్స్ ఆఫ్ బ్యాన్స్ ఆపరేషన్స్" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య టి.శ్రీనివాసులు పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ రామచందర్ జాటోతును పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన టిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
రాయపర్తి మండల కేంద్రంలో జర్నలిస్ట్‌లకు నిర్మించనున్న ఇండ్ల నిర్మాణాలను టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, రైతుబందు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జీ.కిషన్, ఎంపివో తుల రామ్మోహన్, ఎంపిటిసి ఐత రామచందర్, చందు రాముయాదవ్, ఉబ్బని సింహాద్రి, రవి, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## కేయూ కంప్యూటర్ సైన్స్ విభాగ పరిశోధకుడు భూక్య హనుమంతు కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :**



కేయూ కంప్యూటర్ సైన్స్ విభాగ పరిశోధకుడు భూక్య హనుమంతు కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ హనుమంతు "మాప్రెడ్యూస్ ఫ్రేమ్‌వర్క్ డ్రివన్ రఫ్ సెట్ బేస్డ్ క్లాసిఫికేషన్ మోడల్స్ ఫర్ బిగ్‌డాటా అనాలిటిక్స్" అనే అంశంపై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎం.సదానందం పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ హనుమంతు భూక్యను పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు స్పోర్ట్స్ దుస్తువులు పంపిణి

- నిరుద్యోగ యువతకు అండగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్
- ఎమ్మెల్యే అరూరి రమేష్

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 09**

అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మామునూర్ నాలుగవ బెటాలియన్ వాని పర్యవేక్షణలలో నిర్వహిస్తున్న ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు అందిస్తున్న దేహదారుడ్యా శిక్షణలో భాగంగా సుమారు 550 మంది అభ్యర్థులకు తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ స్పోర్ట్స్ దుస్తు వులను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా లోని నిరుద్యోగ యువతకు అండగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో బాగంగా శిక్షణ తీసుకున్న అభ్యర్దులు పోలీస్ దేహదారుడ్య పరీక్ష లో ప్రతి అభ్యర్థి అర్హత సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ అధ్వర్యంలో 100 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించడంతో పాటు భోజన వసతితో పాటు స్టడి మెటీరియల్ సైతం అందజేసినట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన ఎస్సై కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించిన సుమారు 450 మంది అభ్యర్ధులకు దేహదారుడ్య పరీక్షలకు నిష్ణాతులైన బెటాలియన్ సిబ్బందితో శిక్షణ అందించడంతో పాటు వారికి పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణ తిసుకున్న అభ్యర్దులు ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలని అన్నారు.



యువతకు అన్ని రకాల సహయ సహకారాలు అందించేందుకు అరూరి గట్లుమల్లు ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం బెటాలియన్ కామాండెట్ శివ ప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ నరేందర్‌రెడ్డి, స్దానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ డివిజన్ అధ్యక్షులు స్పందన్ గౌడ్, హనుమాన్‌రెడ్డి, షణ్ముక రెడ్డి, విడిజన్ నాయకులు బెటాలియన్ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టామహోత్సవము పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతి ష్టామహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్టామహోత్సవానికి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. యాగశాలలో నిత్య హవనములు, అష్టధాన్య దృష్టి, కార్మంగస్న పనము, పూరా ణ్ణహుతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజక వర్గ, నడికూడ మండల, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యా లతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామ సర ్పంచ్ ఊర రవిందర్ రావు, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి కృతజ్ఞ తలు తెలిపారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో వేద పండితులతో నాలు గు రోజుల పాటు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం నిత్య ఆరాధన మహా ర్ణాహుతి, యంత్ర స్థాపన, మహాకుంభ ప్రోక్ష ణ, విమాన ప్రతిష్ట, ప్రథమ ఆరాధన, హారతి, తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనముల, ఉత్సవ సమాప్తి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయ స్వామి విగ్రహం ఆలయ ప్రతిష్టాపన చేశారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుడి నిర్మాణ దాత గొడిశాల శంకరయ్య కుటుంబానికి గ్రామ ప్రజలు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## ప్రజా గంగాలయంలో ముగిసిన జిల్లా పోటీలు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 09:**



ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో జిల్లా స్దాయి పోటీలు నిర్వహించారు. శుక్రవారం రోజున ప్రజా గ్రంధాలయంలో గ్రాంధాలయ చైర్మన్ జడ్పిటిసి వంగ రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమం కీర్తి శేషులు కోడూరు రాజయ్య స్మారకార్ధం జిల్లా స్దాయి వ్యాస ఉపన్యాస క్విజ్ పోటీలు ప్రజ గ్రంధాలయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జిల్లాస్దాయి పోటీల్లో 200మంది విద్యార్దులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సర్ తాంటికొండ రమేష్ ముఖ్యఅతిధిగా హజరై గెలుపొందిన విద్యార్దులను ప్రధమ ద్వితీయ సీనియర్ జూనియర్స్ విభాగాలు విద్యార్దులకు బహుయతులను ప్రధానం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్దుల పోటి పరీక్షల్లో విజేతలుగా నిలవాలంటే వ్యాసరచన ఉపవ్యాసన క్విజ్ పోటిలల్లో నిరంతరం పాల్గొనడం వల్ల జ్ఞానార్జన విద్యార్దులు పొందుతున్నారని అన్నారు. జూనియర్స్ విభాగంలో సైబర్ క్రైమ్స్ సేఫ్టి మేజర్స్ అనే అంశం మీద సీనియర్స్ విభాగంలో ప్రజాస్వామ్యం ఓటు విలువ అనే అంశం మీద వ్యాసరచన పోటిలు ఉపన్యాస పోటిల్లో జూనియర్స్ విభాగంలో సినిమాలు క్రీడలు యువతపై ప్రభావం అనే అంశం సీనియర్స్ విభాగంలో భారత రాజ్యంగం రాజ్యాంగ మూలాలు రాజ్యాంగ పరిరక్షణ పోటి లో నిర్వహించడం జరిగింది అదేవిధంగా సీనిమర్స్ జూనియర్స్ లోని నలుగురు విద్యార్దులతో విజి పోటిలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోడూరు సరోజన స్దానిక సర్పంచ్ మాడుగుల కొమ్మురయ్య ఎంపీటీసీ అప్పని పద్మా బిక్షపతి బొల్లంపల్లి రమేష్ కో ఆప్షన్ సభ్యులు గొల్లపల్లి లక్ష్యయ్య అయిత కిషన్ డా.ఏదిలాపురం తిరుపతి మాడిశెట్టి రమేష్ వివిధ పాఠశాల విద్యార్దులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని రాజ శ్రీ గార్డెన్‌లో కొండపర్తి రామ్మూర్తి వేద పండితుల కుమార్తె వివాహమహోత్సవం వైభంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు హాజరై వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సన్మానించి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్‌లోని శ్రీ గోవిందరాజు స్వామి ఉత్సవ మూర్తుల ఆలయం వద్ద సామూహిక శ్రీ అఘాష్టమి వ్రతములు, గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, శ్రీ గోవిందరాజు స్వామి వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ అభివృద్ధి గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 27వ డివిజన్ కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్, చింతాకుల సునీల్ ఆలయ అర్చకులు వరయోగుల క్రాంతి కుమార్, జగన్నాథం, వేణు స్వామి వరయోగుల వేణుమాధవ్ స్వామి, గోవిందు స్వామిలతో కమిటీ సభ్యులు ఇప్ప ఆదినారాయణ, భూపతి గౌరీ శంకర్, సంగినేని స్వామి, బోళ్ల ఈశ్వర్, సంగినేని దేవేందర్ కొమ్ము సుధాకర్, శ్రీనివాస్, జారడి రమేష్ మాజీ కార్పోరేటర్లు, పూజారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ సదుపాయాలు అందిపుచ్చుకోవాలి

### -మండల విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు

**ఐనవోలు, ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే సదుపాయాలను దివ్యాంగ విద్యార్దులు అందిపుచ్చుకోవాలి మండల విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో విద్యార్దుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంఈవో హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల పేరును తప్పనిసరిగా పాఠశాలలో నమోదు చేయించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం అందించే అన్నిసౌకర్యాలను పొందవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఏసి. హెచ్ఎం శైలజ, సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కేజీబీవి ప్రత్యేక అధికారి సునిత, సీఆర్‌పి రాజ్‌కుమార్‌గౌడ్, పద్మ పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్నాం పట్టాలు ఇస్తారా చావమంటారా

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 09**



ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామ శివారులో ఉన్న భూమిలో 22రెండు రోజుల నుంచి ప్రభుత్వ భూమిలో నిరు పేదలము గుడిసెలను వేసుకున్న ప్పటికి ఏ అధికారులు పర్యవేక్షణ చేయలేక నిమ్మకు నీరేత్తినట్లు వ్యావహా రించడం వెనకాల మరర్మ ఏమిటాని ప్రశ్నించారు మేము గూడు లేక నివాసం ఉట్టున్న క్రమంలో కల్పించే బాధ్యత ప్రభుత్వం పై ఉన్నప్పటికి ఈ రోజు ప్రభుత్వ స్దలాం గుడిసెలు వేసుకున్నప్పటికి స్దానిక తాసిల్దార్ పర్యవేక్షణ చేయడంలో విరుద్దంగా ఉందని ఈ సందర్బంగా అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రీ బిక్షపతి మాట్లాడుతూ గుడిసెల వాసులు పాలు పొంగాంచి ఆహారాలు అండుకొని జీవిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వ భూములను భూ మాఫియా భూకబ్జా చేసి ఆక్రమించుకుంటున్న పంట్టింపు లేదని అధికారులు వారిపై చర్య తీసుకోవటంతో వైఫల్యం చెందారు. ఈ కార్యక్రమంలో మర్రి విజయ్ అంబాలా పట్నం స్వామి తిరుమల పోచమ్మ లలిత జయ పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం



**దుగ్గొండి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ గులాబి జెండాను ఆవిష్కరించిన సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు బాణా సంచా పేల్చి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగుల బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, గుండెకారి రవికుమార్, తొగరు ప్రవీణ్, ఏరుకొండ కొమురయ్య, మురళి, పోలోజు రాంబాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు మనోధైర్యం కల్పించాలి

**దుగ్గొండి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

సమజంలో వికలాంగులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని ఎంఆర్వో సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో డిసెంబర్ 3 నుంచి 9 వరకు ప్రపంచ వికలాంగుల వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు సమాజంలో చిన్న చూపు చూడవద్దన్నారు. ఎపిఎం రాజ్‌కుమార్, సూపరిండెంట్ రవికుమార్, అడ్డ రాజు, చింత




## సోనియా చిత్రపటానికి పాలాభిషేకం

**పాలకుర్తి, డిసెంబరు9 ప్రభాతవార్త :**

ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం మండలకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోఓ మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో



ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని, సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతీ ఒక్కరూ పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగన్న, సత్తయ్య, మేరుగు ఉప్పలయ్య, బైకాని ఐలేష్, హరీష్, భాస్కర్, సలీం, జలగం నాగభూషణం, మహేష్, ఆదినారాయణ, యాకసోమయ్య, కె.శ్రీనివాస్, పెనుగొండ రమేష్, గాదెపాక ఎల్లయ్య, సోంమల్లయ్య, ముస్కు సుధాకర్, రామచంద్రు, బైరుభార్గవ్, పన్నీరు వెంకన్న, నీరటి చంద్రయ్య, ఎడవెల్లి దండయ్య, చిలువేరు బాలరాజు, సంపత్, బత్తిని సురేష్, అశోక్, భాస్కర్, సురేష్, శ్రీకాంత్, యాకన్న పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

**రఘునాథపల్లి, డిసెంబరు9 ప్రభాతవార్త :**

పిచ్చికుక్క దాడిచేయడంతో ఐదుగురికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని కోమల్లలో శుక్రవారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో గురువారం రాత్రి ఓ పిచ్చికుక్క తిరుగుతుండడంతో గమనించిన కొందరు స్థానికులు దానిని గ్రామం నుంచి తరిమేయాలని ప్రయత్నించడంతోనే అది కనిపించకుండా పోయిందని, శుక్రవారం తెల్లవారుజామున బొల్లపల్లి వెంకటస్వామి ఇంటివద్ద మేకపిల్లపై దాడిచేస్తున్న పిచ్చికుక్కను తరిమివేయాలని వెంకటస్వామి చూడగా అతనిపై దాడిచేసి చేతిని గాయపర్చిందని తెలిపారు. అలాగే పక్క ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిపై దాడిచేసిందని, దారివెంట వెళ్లే వల్లాల రమేష్, బొల్లపల్లి మహేష్, జంగిలి పద్మలను కూడా గాయపర్చినట్లు బాధితులు తెలిపారు. వీరంతా గ్రామంలోని పీహెచ్‌సీ సెంటర్‌కు వెళ్లి ఇంజక్షన్ చేయించుకున్నట్లు తెలిపారు. గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తు ప్రజలను గాయపరుస్తున్నాయని, పంచాయతీ ఉన్నతాధికారులు చొరవతీసుకుని కుక్కలు దాడిచేయకుండా చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.

## పార్టీకోసం ప్రతీ ఒక్కరుసైనికుడిలా పనిచేయాలి

**పాలకుర్తి, డిసెంబరు9 ప్రభాతవార్త :**

పార్టీ పటిష్టతకోసం ప్రతీ ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. మంత్రి దయాకర్‌రావు ఆదేవాల మేరకు శుక్రవారం మండలంలోని హరిజన కాలనీ గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఆవిరినేని రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ బూత్ కమిటీలలో యువత, సోషల్‌మీడియా, మహిళల పాత్ర ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ బుర్క కుమారస్వామి, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, ఉపసర్పంచ్ పల్లెపురవి, శ్రీను, పర్శురాములు, సోమయ్య, శవరాత్రి ముత్యాలు, యాదగిరి, యాకూబ్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ జనగామ మన లక్ష్యం..

### -క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలి

### -అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సుస్థిర స్వచ్ఛ జనగామ మన లక్ష్యం అని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం మండల ప్రజాపరిషత్ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పల్లెప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్స్, వైకుంఠధామాలు, మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషనన్స్, మినీ బృహత్ పల్లెప్రకృతి వనాలతో పల్లెప్రగతి లక్ష్యం సహకారం అవుతుందని అన్నారు. అందుకుగాను సుస్థిర స్వచ్ఛ జనగామ మన లక్ష్యం కావాలని అన్నారు. ఇంటినుంచి తడి చెత్త పొడిచెత్త వేరుచేసి సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి సేంద్రీయ ఎరువులను తయారు చేయాలన్నారు. ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని అలాగే మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్, హరితహారం మొక్కలను సంరక్షించాలని అన్నారు. తెలంగాణ క్రీడాప్రాంగణాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పల్లెప్రకృతి వనం యాప్‌ను అందరూ పంచాయతీ కార్యదర్శులు విధిగా నిర్వహించాలని అందులో ఫోటోలు అప్‌లోడ్ చేయాలని అన్నారు. హరితహారం బ్యాగ్ ఫిల్లింగ్ వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నేమ్‌బోర్డ్స్ పెట్టాలని, వైకుంఠధామాలు వినియోగంలోకి తేవడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని, మరణ నమోదు వివరాలు వెంట వెంటనే నమోదు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంస్థలు అంగన్‌వాడీ, సెంటర్స్ సబ్‌సెంటర్స్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాలలు తదితర ఇన్‌స్టిట్యూషన్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే బాధ్యత గ్రామపంచాయతీలదే అని అన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు భిగించే సమయంలో పంచాయతీ సెక్రటరీలు క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో ట్రాక్టర్ బిల్స్, సిటిజన్ కన్జ్యూమర్ బిల్స్, విద్యుత్‌బిల్స్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అన్ని రిజిష్టర్లు రికార్డ్స్ సక్రమంగా ఉంచుకోవాలని విధుల్లో అలస త్వం వహిస్తే సహించేది లేదని ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీఎల్‌పీవో ప్రార్థసారథి, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.



## సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మహాఅన్నదానం

**జనగామ టౌన్, డిసెంబరు9 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ చౌరస్తాలో జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చౌరస్తాలో కేక్ కట చేసిన అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మసంతోష్‌రెడ్డి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జనగామ జిల్లా నాయకులు ఉడుత రవియాదవ్, ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగాల కళ్యాణి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని, తెలంగాణ ప్రజానీకం ఎప్పటికి రుణపడి ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో పారుపల్లి ప్రభాకర్‌రెడ్డి, మోటె శ్రీనివాస్, కట్టకృష్ణ, బడికె కృష్ణస్వామి, రంగురవి, కాముని శ్రీనివాస్, పంపరమల్లేశ్, జక్కుల వేణుమాధవ్, సలేంద్ర శ్రీనివాస్, గజ్జిమధు, యండి.సర్వర్, మజీద్, కురాకుల నాగరాజు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా..: డీఎల్‌పీవో

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు9 ప్రభాతవార్త :**

మండలంలోని శివునిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ సభలో డీఎల్‌పీవో గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో సుధీర్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలోనెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అందుకు గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. పాలకవర్గం లేనందున గ్రామసభ తీర్మానం లేకుండా సీసీరోడ్ల నిర్మాణం పనులు ఎంపీటీసీలకు వార్డుసభ్యునికి ఎలా ఇచ్చారని గ్రామస్థులు మేకల మల్లేశం, గుర్రం యాదగిరి, యేసుబాబు ఎంపీవోను ప్రశ్నించారు. గ్రామాభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేసి పనులు అప్పగిస్తే అభివృద్ధి అనేది పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉనననతాధికారులను సంప్రదించి టెండరు ప్రాతిపదికన పనులు కేటాయిస్తామని ఎంపీవో సమాధానం చెప్పారు. కావున ఇకనుంచి అందరి సలహాలను తీసుకుని గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధికి పాటు పడుతానని సుధీర్‌కుమార్ తెలిపారు. రానున్న గ్రామసభలో అన్నిశాఖల అధికారులు హాజరయ్యే విధంగా చూస్తానని డీఎల్‌పీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బూర్ల లతశంకర్, గుర్రం రాజు, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## రైతులను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

**బచ్చన్నపేట, డిసెంబరు9 ప్రభాతవార్త :**

రాష్ట్ర బీజేపీ కిసాన్‌మోర్చ ఆదేశానుసారం రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులపట్ల అనుసరిస్తున్న విధానాన్ని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శుక్రవారం కిసాన్‌మోర్చమండల అధ్యక్షుడు ఉమ్మెంతల మల్లారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు సోమిరెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. 2018లో ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఒకలక్ష రూపాయల వ్యవసాయ రుణమాఫీ వడ్డీతోసహా సంపూర్ణంగా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న ఫసల్‌బీమ యోజన పథకాన్ని అమలు చేయకఉండా రైతులను నిండా ముంచుతున్నాడని, వెంటనే ఈ పథకానికి తనవంతు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకోసం ఎన్నో ప్రయోజనాలు తీసుకవస్తే రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే మలు చేయాలని, ధరణిలో భూ సమస్యలను సమీక్షించి వెంటనే రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో దబ్బగుంటపల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ మండల ఉపాధ్యక్షుడు కొంతం స్వామి, ఉపసర్పంచ్ రాపాక రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శీలంకోటి రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు పాల్గొన్నారు.






## మల్హర్‌లో ఘనంగా ఐజేయు సభ్యత్వ నమోదు

**-హజరయిన జిల్లా కమిటీ బాధ్యులు**

*మల్హార్‌రావు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు(ఐజేయు) ముడితనపెల్లి ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సామంతుల శ్యామ్, ప్రధాన కార్యదర్శి క్యాతం సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ప్రారంభించారు. మొదటి సభ్యత్వ నమోదు పత్రాన్ని అధ్యక్షునికి అందజేశారు. దీంతో ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో ఊపందుకుంది. అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను జిల్లా కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుల సమస్యలు, అక్రిడేషన్‌ల పరిష్కారంలో ఐజేయు ఎప్పుడు ముందుంటుందని ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. ప్రతి సభ్యుడు ఐజేయు పటిష్టతకు కృషి చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బుర్ర సుధాకర్, కార్యదర్శి రాగం కుమార్, సభ్యులు చొప్పరి రాజేందర్ తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



*కాటారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..60ఏండ్ల తెలంగాణ పోరాటానికి ముగింపు పలికి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజల పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. భారతదేశ ప్రజలకు మరెన్నో సేవలు చేసేందుకు వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, వారికి ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శంకరాంపల్లి, వీరాపూర్, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, వేమునూరి రమేష్ రెడ్డి, అజ్మీర రఘురాం నాయక్, ధన్వాడ మాజీ ఎంపిటీసీ కుమ్మరి అశోక్, నాయకులు కొట్టె శ్రీహరి, గడవేని దేవేందర్ మాదవ్, ప్రభాకర్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ శిక్షణ

*మహదేవపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ శిక్షణ కార్యక్రమాన్ని మహదేవపూర్ జెడ్పీటీసీ గుడాల అరుణ అధ్యక్షతన నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేష్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023"పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాలు కూడా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణంలో అన్ని పనులు పూర్తి చేసి అవార్డు కొరకు పోటీ పడాల్సిందిగా దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్

*కాటారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్ రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేసుకోవద్దని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే నేడు మాత్రం తెలంగాణ రాష్ట్రం ఒకే కుటుంబానికి పరిమితమై పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతుందని విక్రమ్ ధీమా వ్యక్తం చేశారు.

## నర్సరీ పనులను పరిశీలించిన యంపిడిఓ ఆంజనేయులు

*కాటారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ఒడిపిలవంచ, విలాసాగర్, దామెరకుంట, గుండ్రాత్‌పల్లి గ్రామాలలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు శుక్రవారం పర్యటించారు. ఈసంవత్సరం ఏర్పాటు చేసిన నూతన నర్సరీలలో ఎర్రమట్టిని బ్యాగులలో నింపే విధానాన్ని పరిశీలించారు. ఎర్రమట్టిలో ఎరువులు, ఇసుక కలిపి జల్లెడ పట్టి బ్యాగులు నింపాలని, వాటిని బెడ్‌లలో వరుస క్రమంలో పెట్టాలని సూచించారు. అలాగే దామెరకుంట, బృహత్ పల్లె ప్రకృతి వనం, గుండ్రాత్‌పల్లి, మల్లారం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి కలుపు మొక్కలు తొలగించి వారానికి ఒకసారి నీళ్లు పోయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ వెంట టెక్నికల్ అసిస్టెంట్లు మనోజ్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు

*మల్హార్‌రావు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండలంలోని శాలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు. కాటారం-మంథని ప్రధాన రహదారి నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పలువురు వాహనదారులను వివరాలు అడిగి వాహనాల పత్రాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో కొయ్యూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

*భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలను చేపట్టాలని సీఐటియు రాష్ట్ర నాయకులు జే వెంకటేష్, రాగుల రమేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం సీఐటియు జిల్లా 3వ మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంకు జిల్లా కార్యదర్శి బందు సాయిలు అద్యక్షత వహించగా నాయకులు ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం 42 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల మూలంగా సాధించుకున్న హక్కులను హరించివేసే హక్కును ఈ ప్రభుత్వాలకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలతో నడుస్తుండగా కార్పోరేట్ సంస్థలతో కుమ్మక్కయి వారికి అప్పగించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని పలు ప్రభుత్వ రంగ సంస్థలను గుత్తేదారులకు కారు చౌకగా ఇచ్చేందుకు కేంద్రంలోని మోది ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా కార్మిక వ్యవస్థ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించి నేటి వరకు హామీని విస్మరించిందని ఆరోపించారు. దేశంలోని కార్మిక కర్షక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21 నుండి మూడు రోజుల పాటు సిద్దిపేటలో నిర్వహించే రాష్ట్ర మహాసభలలో భవిష్యత్ ప్రణాళికలను రూపొందించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ మొదటి రోజు మహసభలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, కంపేటి రాజయ్య, చెన్నూరి రమేష్, నిమ్మల స్వామి, సురేష్, జానీ, రాజ్‌కుమార్, సమ మ్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలు

*గణపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



మండలకేంద్రంలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..60ఏండ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు సుంకరి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు భువన సుందర్, సీనియర్ నాయకులు మామిండ్ల మల్లిఖార్జున గౌడ్, గుర్రం సదానందం, కట్కూరి శ్రీనివాస్, దూడపాక దుర్గయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మామిండ్ల మల్లేష్, పోశాల మహేష్ గౌడ్, జోడు ప్రదీప్, పసునూటి శంకర్, పోతరాజు సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతి ప్రకారం పదోన్నతి కల్పించాలి

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

విద్యుత్ శాఖలో అర్హులైన ఉద్యోగులందరికీ పాత పద్ధతి ప్రకారం పదోన్నతులు వెంటనే ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగలు సంఘం జిల్లా అధ్యక్షుడు మధూకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. యాజమాన్యం ఉద్యోగుల న్యాయమైన కోరికలు తీర్చి మనోవేదనకు గురికాకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో రీజినలన సెక్రటరీ దండ్రే రామ్‌చందర్, ఎస్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ హరీష్, ఆర్.శ్రీనివాస్, కె.దశరథం, ఎ.కొమురయ్య, నరేష్, పి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అప్పుల భాధతో రైతు ఆత్మహత్య

టేకుమట్ల డిసెంబర్ 09, ప్రభాతవార్త

మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు బుద్దిరెడ్డి నరసింహారెడ్డి (43) తాను వ్యవసాయం చేసిన 5 ఎకరాల పత్తి పంట రాకపోవడంతో మన స్థాపానికి గురై అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన బుద్దిరెడ్డి నరసింహారెడ్డి (43) వ్యవసాయ పనుల నిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికినట్లు తెలిపారు. కాగా శుక్రవారం ఉదయం రాఘవరెడ్డిపేట చలివాగులో నరసింహారెడ్డ (43) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన. ఒక జాలారి రాఘవరెడ్డిపేట గ్రామానికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చెరుకున్న వారి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై చల్లరాజు మృతదేహాన్ని పంచానామ చేసి పోస్టుమార్టం నిమిత్తం హాస్పటల్‌కు తరలించారు. భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చల్లా రాజు తెలిపారు.

## అంగన్‌వాడీ ఆయా కుటుంబానికి చెక్కు అందజేసిన సిడిపిఓ

టేకుమట్ల, డిసెంబర్ 09, ప్రభాతవార్త



మండలంలోని దుబ్యాల రెండవ అంగన్‌వాడీ సెంటర్ ఆయా గసిగంటి సునీత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. వారి కుటుంబానికి శుక్రవారం భూపాలపల్లి సిడిపిఓ అవంతిక దుబ్యాల సర్పంచ్ బిల్లాకంటి ఉమేంద్రరావు, 20వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సూపర్‌వైజర్ సరోజ, ఉప సర్పంచ్ విజయ బంగారి, వార్డు సభ్యులు శ్రీనివాసరావు, అంగన్‌వాడి టీచర్స్ విజయ, వరుణ తదితరులు పాల్గోన్నారు.

## మద్ధతు ధర కల్పించడానికే కొనుగోలు కేంద్రాలు

**-చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్**

చిట్యాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యానికి మద్ధతు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని దూత్‌పల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ధాన్యంలో తేమ లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో చిల్లర కాంటాలు నిర్వహించే వారికి ధన్యాన్ని విక్రయించ వద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తపేట గ్రామానికి చెందిన అల్లే మధూకర్‌కు మంజూరైన రూ.60వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పులి వెంకటేష్, నిమ్మగడ్డ రాంబాబు, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ఉపసర్పంచ్‌లు ఓదేలు, దొడ్డే స్వరూప, బండారి వైకుంఠం, పిఏసిఎస్ డైరెక్టర్ అజ్మీర రాజు, సీఈఓ మొగిలి, శ్రీనివాస్, సంపత్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గోన్న గండ్ర దంపతులు

భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి, శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి ఆలయంలో లోక కళ్యాణం కోసం నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి భూలక్ష్మి సమేత శ్రీ వేయినామాల వెంకటేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఎంఎల్‌ఎ దంపతులు హాజరై హోమం నిర్వహించారు. మూడు రోజులు పాటు విగ్రహ ప్రతిష్ట జరుగుతుండగా పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలోని శ్రీ చతురూప అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రతిష్టాపన కార్యక్రమంకు బ్రహ్మశ్రీ అత్తలూరి బాలశంకర శాస్త్రీ, దేవాలయ ప్రధాన అర్చకులు కొదురుపాక కృష్ణమాచార్యులు ఆద్వర్యంలో నిర్వహించారు. హోమ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. వారితో పాటు పట్టణంకు చెందిన పలువురు హోమ కార్యక్రమంలో తొలి రోజు పాల్గోన్న అనంతరం హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, పట్టణ పార్టీ అద్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్ సజ్జనపు రాధిక స్వామి, అదే విధంగా భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, ఆలయ కమిటీ అద్యక్షుడు బండారి రమేష్, మాజీ అద్యక్షుడు లట్ట రాజబాబు, సభ్యులు ఓరం వాసు, గూడురు నరేందర్‌రెడ్డి, ఆరెల్లి నరేందర్, రత్నం శివారెడ్డి, పంతాటి రామన్న, ఐలయ్య, బందం పద్మారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం

భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త

సింగరేణి వ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు 11వ వేతన ఒప్పందంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పలు కార్మిక సంఘాల ఆద్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టారు. కేటికే 5వ గని ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, హెచ్ ఎంఎస్ నాయకులు పులిపాక చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం జూలై 2021 నుండి అమలు కావాల్సి ఉండగా 18 మాసాలు గడచినా నేటి వరకు అమలు చేయటం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, కోలిండియా యాజమాన్యం డిపీఈ మార్గదర్శకాల పేరుతో కాలయాపన చేస్తుందని, ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు నానాటికి పెరుగుతుండగా కార్మికులకు సంబందించిన కరువు భత్యంను మాత్రం తక్కువగా నిర్ణయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు 30 శాతం పెరిగితే తప్ప పెరుగుదల కనిపించదని, ఇందులో భాగంగా కోలిండియా వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.



## తెలంగాణ పాఠశాల స్థాయిలో ఆవిష్కరణ పోటీలు

భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అద్యక్షతన జిల్లాలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాద్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా బర్ల స్వామి మాట్లాడుతూ తెలంగాణ పాఠశాల స్థాయిలో ఆవిష్కరణ పోటీలను ఇంక్విలాబ్ పౌండేషన్, యూనిసేఫ్ వారు నిర్వహించటం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలలో డిజైన్ ఆలోచన మరియు పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహించటం కోసం ఈ కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులను రాష్ట్ర సా ్ధయిలో ప్రదర్శించాల్సి ఉంటుందని, ఎస్ఐసిలో ఎన్నికైన ప్రతి పాఠశాల తప్పకుండా మంచి ప్రాజెక్టులను తయారు చేయాలని కోరారు. టిఎస్‌ఎస్ఐసి సభ్యులు ధీర్ మాదవ్, లక్ష్మిపతి, పృధ్వీ, అరవింద్‌లు ఉపాద్యాయులకు శిక్షణ ఇచ్చారు. సీఎంఓ కిషన్‌రావు, ఎఎంఓ లక్ష్మన్, కరుణాకర్, భద్రయ్య, కుసుమ క్రిష్ణమోహన్,నక్క తిరుపతి పాల్గోన్నారు.

# వేతన ఒప్పందంను అమలు చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త



బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందంను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి పిలుపు మేరకు భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద వేతన ఒప్పందంను అమలు చేయాలని కోరుతూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టారు. నిరసన కార్యక్రమంలో భాగంగా కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సాయంత్రం జీఎం కార్యాలయం ముదు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్, రమేష్ మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం జూలై 2021 నుండి అమలు కావాల్సి ఉండగా 18 మాసాలు గడచినా నేటి వరకు అమలు చేయటం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, కోలిండియా యాజమాన్యం డిపీఈ మార్గదర్శకాల పేరుతో కాలయాపన చేస్తుందని, ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు నానాటికి పెరుగుతుండగా కార్మికులకు సంబందించిన కరువు భత్యంను మాత్రం తక్కువగా నిర్ణయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు 30 శాతం పెరిగితే తప్ప పెరుగుదల కనిపించదని, ఇందులో భాగంగా కోలిండియా వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎం విజేందర్, చంద్రమౌళి, కృష్ణమూర్తి, పీ శ్రీనివాస్, కృష్ణ, గణేష్, మాటేటీ శ్రీనివాస్, కోమరయ్య, హైమద్, దోర్నాల తిరుపతి, నవీన్, చంద్రయ్య, ముసలయ్య, శ్రీనివాస్, చేరాలు, రవీందర్, విష్ణు, కోమరయ్య, పోశం, రమేష్, జంగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## కోతులు బాబోయ్ కోతులు

*మరిపెడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలో కోతులు, కుక్కలు విపరీతంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని తక్షణమే



అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో వారు మాట్లాడుతూ కుక్కలు, కోతులు పలుమార్లు దాడులు చేసినప్పటికీ సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవటం లేదని వాపోయారు. పలుమార్లు చిన్నారులు, వృద్ధులపై దాడులు చేసిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. వీధి నుండి ప్రజలు నడవడానికి జంకుతున్నారు. మండలంలో 44 గ్రామ పంచాయితీ పరిధిలో 136 గిరిజన తండాలు ఉన్నప్పటికీ ప్రతి గ్రామంలోని ప్రతి తండాలో వీధిలో కుక్కలు, కోతులు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఆందోళన చెందుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతులు, కుక్కల బారి నుండి మున్సిపాలిటీ ప్రజలను కాపాడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు అమ్మి, ఉమ, లక్ష్మి, శ్రీకళ, భాగ్యమ్మ, కనకలక్ష్మి, సంజయ్, రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ బెదిరింపులతో తస్మాత్ జాగ్రత్త

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*మహబూబాబాద్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా సైబర్ బెదిరింపులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో మీకు తెలియని వారికి దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ బెదిరింపులకు గురైతే ఆ సమాచారాన్ని తెలియపర్చాలని ఈ మధ్య కాలంలో ప్రజలు సామాజిక మాధ్యమాలలో ఎక్కువగా ఉంటున్నారని, కనీస అవగాహన లేకుండా సెల్‌ఫోన్ వాడడం వలన ఎక్కువగా సైబర్ బెదిరింపులకు లోనవుతున్నా రని, ఆడ మగ అనే తేడా లేకుండా అందరూ బెదిరింపులకు గురవుతున్నారన్నారు. అందుకు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. సోషల్ మీడియాను, సామాజిక మాధ్యమాలను ఉపయోగించేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ప్లాస్టిక్ వాడకం భవిష్యత్తుకు ప్రమాదకరం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి ఒక్కరు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి దానిని తీసుకెళ్లాలంటే ఖచ్చితంగా ప్లాస్టిక్ కవర్లను చాలావరకు ఉపయోగిస్తున్నారని మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని స్వచ్ఛ సర్వేక్షన్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది స్వయంగా ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించే వ్యాపారస్తులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వలన భవిష్యత్తు తరాలకు ప్రమాదకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని, అలాగే కొనసాగితే వ్యాపార లైసెన్సును రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి విజయ, శ్రీధర్, దిలీప్, శ్రీహరి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దొమ్మాటి

*రఘునాథపల్లి, డిసెంబరు9 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన మండల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మినుముల యాదవరెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందగా ఆయన మరణ వార్త తెలుసుకున్న టీపీసీసీ సభ్యుడు దొమ్మాటి సాంబయ్య శుక్రవారం మండలకేంద్రానికి చేరుకుని యాదవరెడ్డి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలి

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తూ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కావటి జనార్ధన్, మదన్, సందీప్‌తో పాటు మరికొంతమంది టీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి చేస్తున్న రాజకీయ కుట్రలను ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, యాస వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు, వైస్ చైర్మన్ సూదగాని మురళి, సొసైటీ చైర్మన్ నాయిని రంజిత్, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన

### - జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా గర్భిణీ మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అందుకు అంగన్వాడీ టీచర్లతో పాటు ఆయాల పాత్ర కీలకమని మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మదఅన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో సోపార్ బాలవికాస ఆధ్వర్యంలో సూపర్ బాలవికాస కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా కెనడా ఫండ్ ఫర్ లోకల్ ఇనిషియేటివ్స్ వారి ఆర్థిక సహాయంతో పైలెట్ ప్రాజెక్టుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 25 గిరిజన పాఠశాలలను ఎంపిక చేసుకొని వారికి నెలసరిపై అవగాహన- లైంగిక పునురుత్పత్తి ఆరోగ్యం, హక్కులు అను అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 100 మంది గర్భిణీలకు పోషక విలువలు కలిగిన పౌడర్ డబ్బాలను అందచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ తాతిరెడ్డి మంజుల, ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## గుత్తికొయ్యల గ్రామ బహిష్కరణ రాజ్యాంగ విరుద్ధం

### - సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలంలో ఇటీవల అటవీ శాఖాధికారిని హత్య చేశారని గుత్తికొయ్యల రాష్ట్రం నుండి బహిష్కరణ చేయాలనే నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ కుర్చీ వేసుకొని పోడు రైతులకు పట్టాలిస్తానని చెప్పి మాట తప్పారని మంత్రులతో సబ్ కమిటీ వేసి ముప్పై రోజుల్లో అందరికి హక్కు పత్రాలు ప్రకటిస్తానని చెప్పి నేటికి ఆచరణకు నోచుకోలేదని ఆరోపించారు. మరోవైపు అటవీ శాఖాధికారులను పోడు భూములపై ఎగదోస్తూ రైతుల పంటలను ధ్వంసం చేస్తూ కందకాల తవ్వకం, ప్రజలపై అక్రమ కేసుల వేధింపులు, బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వలనే శాంతి భద్రతలు కరువయ్యాయన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, ఉమ్మగాని సత్యం, పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### - సోనియమ్మ చలువతోనే రాష్ట్రం ఏర్పాటు

### - టిపిసిసి రాష్ట్ర కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి రాష్ట్ర కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని, సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబ పాలన సాగుతుందన్నారు. ఏదైతే కావాలని కోరుకున్నామో కేసీఆర్ ప్రభుత్వం నీళ్ళు, నియామకాలు, ఇతర అనేక సమస్యలలో ఏ ఒక్కటి పరిష్కారం చేయకుండా రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా ఇలాంటి నిరంకుశ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ శ్రీనివాస్, సురేందర్, సోమా రాజవర్ధన్, మల్లయ్య, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

**...... వీఎస్ లక్ష్మీపురంలో**

మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో దశాబ్దాల తెలంగాణ ప్రజల కళను సాకారం చేసిన మాతృమూర్తి కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు బాలాజీ, నర్సయ్య, బుచ్చయ్య, రవి, లింగన్న, పాపయ్య, నాగన్న, మీసాల సురేష్, పచ్చిపాల సురేష్, గుండెబోయిన సురేష్, రవీందర్, హరీష్, నరేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలుగా సోనియాగాంధీకి రుణపడి ఉన్నాం

*నెల్లికుదురు, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణలో కాంగ్రేస్ పార్టీ నష్ట పోయినప్పటికి,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవించి,తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందచేసిన కాంగ్రేస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలుగా రుణపడి ఉన్నామని మాజీ జడ్పిటీసి సభ్యులు ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సోనియా గాంధీ జన్మధిన వేడుకను పురస్కరించుకుని పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం మండలంలోని మధనతూర్తి గ్రామానికి చెందిన పర్వత జగదీష్‌ను కిసాన్‌సెల్ గ్రామశాఖ అధ్యక్షులుగా నియమిస్తూ నియామకం పత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి మౌనేందర్,కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్,మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు ఎండి రేష్మ,కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కిషన్‌నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల కోంరెల్లీ, నాయకులు బండారి మల్లయ్య, రవినాయక్, ఎచ్ మల్లేష్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో.....**

**నర్సింహులపేట :** హామీలను అమలు పర్చుడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మధిన వేడుకను పురస్కరించుకుని జన్మదిన కేక్‌ను కట్‌చేసి, వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ....తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో మంది అమరులౌతున్న విధానంను చలించిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజల మనోభావాల్ని గౌరవించి



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్టీ,బిసి సెల్ మండల అధ్యక్షులు ధర్మనాయక్, వెంకన్న గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు రామకృష్ణ, పార్టీ యూత్ నాయకులు చిర్ర సతీష్‌గౌడ్, ఉప్పలయ్య, మల్లయ్య, సోమేశ్వర్, అనీల్ యాదవ్,లింగన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఎన్నికలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలి

*నర్సింహులపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

ఎన్నికలు ఏక్షణంలో వచ్చినా కార్యకర్తలు ఎన్నికలకు సిద్దంగా ఉండాలని



బిజేపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... .బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంకోసం ఈ నెల 11లోపు కమిటీలను ఏర్పాటు చేసి,తద్వార పార్టీ ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్, సందీఫ్, సాయి కుమార్, రాజేష్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# భజన కీర్తనలతో మార్మోగిన పడిపూజ

*దంతాలపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి మాసంలో భక్తులు అయ్యప్ప స్వామి ధీక్ష తీసుకొని కఠిన నియమాలతో 41 రోజులు భక్తి శ్రద్ధల నడుమ ప్రతి రోజు అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహిస్తూ భజన కీర్తనలతో భక్తిని చాటుకుంటారు. దానిలో భాగంగానే శుక్రవారం మండల కేంద్రంలో దాసరి వెంకటేశ్వర్లు నివాసంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో భజన కీర్తనలతో, అయ్యప్ప స్వామి పాటలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అనంతుల వెంకన్న, చీకటి రమేష్, సోమారపు సైదులు, కోడేటి ప్రభాకర్, ఎల్లయ్య, భూపతి కాశయ్య, నరేష్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.



# గుడినిర్మాణానికి రూ.4లక్షలు విరాళం ఇచ్చిన ముక్కెర తిరుపతిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు9 ప్రభాతవార్త :*

మండలంలోని గంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత గుడికి సామాజిక సేవా కార్యకర్త ముక్కెర తిరుపతిరెడ్డి రూ.4లక్షల వరకు



విరాళం అందించినట్లు గంగాపురం గ్రామ సర్పంచ్ బందారం సుశీల తెలిపారు. గ్రామంలో నూతనంగా దుర్గామాత గుడిని దాతల సహాయంతో నిర్మించడం జరుగుతుంది. గుడి నిర్మాణార్థం సామాజిక సేవ కర్త ముక్కెర తిరుపతిరెడ్డి సుమారు నాలుగు లక్షలు పిల్లర్లు, స్లాబ్ పోయించడం కోసం వారి సోదరులు ముక్కెర కరుణాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో దుర్గామాత కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పిట్టల శ్రీహరి, వార్డుసభ్యులు గోపగోని నర్సింహులు, బందారం మహేందర్, కమిటీ సభ్యులు పిట్టల నర్సింహులు, గోపగోని యాదగిరిగౌడ్, పిట్టల సాయికుమార్, జిలుకర సదానందం, శేఖర్, గణేష్, యాదవరెడ్డి, శ్యామ్, కుమార్, అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లారెడ్డి,మహేష్, బాలరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక సాధికారతపై అవగాహన సదస్సు

*జఫర్‌గడ్, డిసెంబరు9 ప్రభాతవార్త :*

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరులో బాలికలకు బాలికాసాధికారత, రక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాధవ్‌గౌడ్ పాల్గొని బాలికలకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలపై తరుచుగా జరుగుతున్న లైంగిక దాడులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైనా అమ్మాయి ఇలాంటి ప్రలోభాలకు లోనైనట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోక్సో, వివిధ రకాల చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు. బాలికలు విద్యార్థి దశనుంచే సాధికారత సాధించి సమాజంలో ఎదురయ్యే ఎలాంటి సమస్య అయినా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, స్వరూపరాణి, యాదగిరి, గిరిజ, విజయశ్రీ, కరుణశ్రీ, ఉమ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

*బచ్చన్నపేట, డిసెంబరు9 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మండలకేంద్రంలో పట్టణ అధ్యక్షుడు మహాత్మచారి ఆధ్వర్యంలో వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి తమ అభిమానాన్ని చాటి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సోనియా సేవలందించారని, సోనియా గాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ కల సాకారమైందన్నారు. ప్రభుత్వాలు పారదర్శకంగా ఉండలన్న ఉద్దేశంతో సమాచార హక్కుచట్టం తీసుకొచ్చిన గొప్ప నాయకురాలని కొనియాడారు. కార్యక్రమంలో బాలకిషన్‌గౌడ్, చెరుకూరి శ్రీనివాస్, దాచెపల్లి నర్సింగరావు, దాచెపల్లి రాజయ్య, అల్వాల రమేష్, జంగిలి నరేష్, నీలం మల్లేశం, బుచ్చిరాజు, శ్రీను, లక్కర్సు వెంకటేశ్, అవదూత శ్రీనివాస్, రామకృష్ణ, ఎండి.యూసుఫ్, యాకూబ్, మినిలాపురం సిద్దులు, రామ్మోహన్‌రెడ్డి, సందెల రామ్, ఎండి.అసిమ్, షాబుద్దీన్, కనకయ్య, వెంకటేశం, ప్రవీన్, అబ్బులు పాల్గొన్నారు.

# భారతదేశ పరివర్తనం కోసమే బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భావం

*రఘునాథపల్లి, డిసెంబరు9 ప్రభాతవార్త :*

భారతదేశ పరివర్తనం కోసమే బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భవించిందని మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ అన్నారు. మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం బస్టాండ్ చౌరస్తావద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భావం సందర్భంగా సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. రాబోయే రోజుల్లో ఎర్రకోటపై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కంచనపల్లి ప్యాక్స్ చైర్మన్ చీమలపాటి రవీందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యురాలు దొనికెల రమాదేవి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్ యాదవ్, తిప్పారపు రమ్య,కేమిడి రమ్య, కావటి రాజయ్య, బిర్రు మధు, శాగరాజు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోనియా జన్మదినం

**గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను



కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలు బర్త్‌డే కేక్ కట్ చేయగా పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనియాను తెలంగాణా తల్లిగా అభివర్ణించారు. కార్యక్రమంలో యాకుబ్‌పాషా, బీరం శ్రీపాల్‌రెడ్డి, వేం శ్రీనివాస్‌రెడ్డి, చంటి స్వామి, ఎండి రసూల్, యాకాంబరం, శ్రీనివాస్, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**గంగారంలో....**

సోనియాగాంధీ జన మ్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గంగారం మండలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు బర్త్‌డే కేక్ కట్ చేయగా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమసురేష్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం, వైస్‌ఎంపిపి ముడిగ వీరభ ద్రపోతయ్య, చింత సారక్క, చుంచ వెంకటలక్ష్మి, దనసరిసారయ్య, పోతయ్య, జనగాం క్రిష్ణస్వామి, రవికుమార్, యాదగిరి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో...**

కేసముద్రం మండల కేంద్రంలో సోనియాగాంధీ 72వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండల పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బర్త్‌డే కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఇస్లావత్ చందు, బాలునాయక్, అయూబ్‌ఖాన్, తండ వెంకటేశ్వర్లు, సత్యానందం, పాల్వాయి మల్లేష్, కొండేటి కళ్యాణ్, ముజ్జు, గణేష్, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో బిఆర్‌ఎస్ ఆవిర్భావ సంబురాలు

**బయ్యారం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

బిఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు లభించిన సందర్భంగా బయ్యారం మండలంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం సంబురాలు జరుపు కున్నారు. ఈమేరకు బయ్యారం పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ ఒడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ 2001లో



టిఆర్‌ఎస్‌పార్టీని స్థాపించిన కెసిఆర్ అనేక ఉద్యమాలు నడిపి తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా రెండు దఫాలుగా సిఎంగా రాష్ట్ర ప్రజలకు అనేక సేవలందించారన్నారు. భారీగా సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారన్నారు. తన సేవలను దేశ స్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతో టిఆర్‌ఎస్ పార్టీకి బిఆర్‌ఎస్ పార్టీగా నామకరణం చేసారని, ఇప్పుడు అది అధికారికంగా ఎన్నికల సంఘం ద్వారా గుర్తింపు పొందిందని అన్నారు. దేశ అభివృద్ధి లక్ష్య ంగా అడుగులేస్తున్న కెసిఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అంగోతు శ్రీకాంత్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పొలెబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు చింత వెంకటరమణ, గుగులోతు రాజు, వట్టం లక్ష్మణ్‌రావు, బిజ్జ స్వరూపశ్రీరాములు, పద్మ, ఎంపిటిసిలు సోమేష్, తమ్మిశెట్టికుమారి, ఉపసర్పంచ్ వీరబోయిన కవితసంపత్, కోఆప్షన్‌సభ్యుడు షేక్ బాబా, పోతుగంటి సుమన్, రాసమల్ల నాగేశ్వర్‌రావు, వెంకటపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేసిన సిడిపిఓ

**కేసముద్రం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని ఇంటికన్నె గ్రామంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మహబూబాబాద్ సిడిపిఓ దెబోరా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో అందిస్తున్న సేవలను, నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. లబ్ధిదారులకు పోషకాహారాన్ని అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనం పెంచేలా చూసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి టీచర్లు సునీత, నాగమణిలకు పలు సూచనలు జారీ చేసారు. సిడిపిఓ వెంట సూపర్‌వైజర్ విజయ ఈ సందర్శనలో పాల్గొన్నారు.



## కేసముద్రం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

**కేసముద్రం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో కొత్త మిర్చి ఉత్పత్తుల ఖరీదును శుక్రవారం ప్రారంభించారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ యజమాని తోకల శ్రీనివాస్‌రెడ్డితో పాటు వెలిశాల నవీన్‌లు తొలి బస్తాలను ఖరీదు చేసారు. నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన రైతు గుగులోతు రవి శుక్రవారం మిర్చిని మార్కెట్‌కు తీసుకు రాగా క్వింటాకు రూ. 18,018లు ఖరారు చేసి ముహూర్తపు ఖరీదులు చేసారు. ఈ సందర్భంగా రైతు రవిని శాలువాతో సత్కరించి మిఠాయిలు పంపిణి చేసారు. ఈ



కార్యక్రమంలో ట్రేడింగ్ కంపెనీల గుమస్తాలు కొండ సురేష్, కాటం సుజిత్‌రెడ్డి, అజ్మీరా అమీర్, అరెపు మధు, బండారి వినేష్, చిట్ల రవి, దడువాయిలు శ్రీనివాస్, గోపి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దొమ్మాటి

**రఘునాథపల్లి, డిసెంబరు9 ప్రభాతవార్త :**

మండలకేంద్రానికి చెందిన మండల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మినుముల యాదవరెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందగా ఆయన మరణ వార్త తెలుసుకున్న టీపీసీసీ సభ్యుడు దొమ్మాటి సాంబయ్య శుక్రవారం మండలకేంద్రానికి చేరుకుని యాదవరెడ్డి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు రోపాలు రామ్మూర్తి, కాంగ్రెస్‌పార్టీ మండల మైనార్టీసెల్ చైర్మన్ మహ్మద్ ఇబ్రహీంపాషా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కకడారి రవి పాల్గొన్నారు.




## పొనుగోడు వాసికి పిహెచ్‌డి

**గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి పోతరాజు కట్టయ్య పిహెచ్‌డి పట్టా పొందాడు. పాఠశాల విద్య నుండి కళాశాల విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థలలోనే విద్యను అభ్యసించిన కట్టయ్య ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డిలో ప్రవేశం పొందాడు. కాగా 'పోలవరం ప్రాజెక్టు నిర్మాణం– ఆదివాసీల ఆర్థిక పరిస్థితులపై దాని ప్రభావం' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా కట్టయ్య మాట్లాడుతూ యూనివర్సిటీ ఎకానమిక్స్ ప్రొఫెసర్ ఐ.డైసీ పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తాను కళాశాల విద్యను అభ్యసిస్తున్నప్పుడే పిహెచ్‌డి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉస్మానియాలో చేరినట్లు తెలిపారు. పిహెచ్‌డి పట్టా పొందిన కట్టయ్యను ఆయన మిత్రులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.



## వికలాంగులను వివక్షతకు గురిచేయవద్దు

**జఫర్‌గడ్, డిసెంబరు9 ప్రభాతవార్త :**

వికలాంగులపట్ల ఎవరు చిన్నచూపు చూడవద్దని డీఈవో రాము,



జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటలు పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగవైకల్యం ఉందని పిల్లలపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నెలకొల్పి అన్నిరంగాల్లో రాణించే విధంగా చూడాలన్నారు. సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జరుగుతుందని ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఫర్వేజ్ పాల్గొన్నారు.

## రైతుసమస్యలపై బీజేపీ కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి

**జనగామ టౌన్, డిసెంబరు9 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతువ్యతిరేక విధానాల వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో బీజేపీ కిసాన్ మోర్చ మండలశాఖ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ముఖ్య డిమాండ్లను నెరవేర్చాలని లేనిపక్షంలో బీజేపీ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రైతులందరితో కలిసి ప్రత్యక్ష ఆందోళన కార్యాచరణ చేస్తామని ఎమ్మార్వో ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ అధ్యక్షులు చింతపండు వెంకటేశ్, కిసాన్‌మోర్చ జిల్లాప్రధాన కార్యదర్శి సరికొండ భాస్కర్‌రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి లద్దునూరి మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పస్రాలో రైస్ మిల్‌ను ప్రారంభించిన కలెక్టర్

## ములుగు జిల్లాకు ఖేల్ ఇండియా కేంద్రం ఎంపిక

## చదువుకున్న యువత పరిశ్రమ లను నెలకొల్పాలి



**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలో మొద్దులగూడెం లో పసర రాంపూర్ లో పీఎంఈజిపి పథకం ద్వారా 50 లక్షల రూపాయలతో స్థాపించిన మినీ రైస్ మిల్లును ఐటిడిఏ పీఓ అంకిత్ తో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువత పరిశ్రమలు స్థాపించి స్వయం ఉపాధి పొంది మరికొంత మందికి ఉద్యోగం కల్పిస్తూ సమాజానికి, కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. మినీ రైస్ మిల్లును నెలకొల్పడం లో క్షేత్రస్థాయిలో నివేదికలు తయారు చేసి లబ్దిదారునికి తోడ్పాటును అందించిన డిపిఎం సతీష్, పిఎంఈజీఎస్ యాంకర్, బ్యాంక్ మేనేజర్ పూర్ణచందర్ రావులను కలెక్టర్, పీఓలు అభినందించారు. ఏటూరునాగారం, మేడారం, నార్లాపూర్ ప్రాంతాల్లో రైస్ మిల్లుల ఏర్పాటు చేసే విధంగా కార్యచరణ ప్రణాళికను తయారు చేసి కలెక్టర్‌కి అందించాలని డిపిఎం సతీష్‌ను ఆదేశించారు. ఏజెన్సీలో మినీ రైస్ మిల్లు నెలకొల్పడంలో పూర్తి సహకారం కెనరా బ్యాంక్ పస్రా నాగారం మేనేజర్ పూర్ణ చందర్‌ను కలెక్టర్ ఆభినందించారు. ఈ యూనిట్ ని పీఎంఈజీపి పథకం కింద కెనరా బ్యాంక్ ద్వారా రూ. 25 లక్షలు లోన్ ద్వారా బానోతు ఈరమ్మ కోటి రాజరాజేశ్వరి మినీ రైస్ మిల్లు మంజూరు చేయడం వలన 35 శాతం సబ్సిడీ అర ్హత సాధించడంతో రూ. 8,75000 లబి ్దదారుడి వాటా కింద రూపాయలు 25 లక్షలు పెట్టుబడి ద్వారా 50 లక్షల యూనిట్ నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక తహసీల్దార్ అల ్లం రాజ్ కుమార్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, స్థానిక సర్పంచ్ ముద్దబోయిన రాము, ఎంపీటీసీ రామచందర్, రైతులు జిల్లెళ్ల కొమురయ్య. ఎలేందర్, బక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ గిరిజన విక్రయశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### ములుగు జిల్లా కు ఖోలో ఇండియా కేంద్రం ఎంపిక

క్రీడలను ప్రోత్సహించి వాటిని అభివృద్ధి పరచడంతో పాటు ఒలంపిక్స్ వేదికపై క్రాడాకారులు ప్రాతినిధ్యం వహించడానికి అనుగుణంగా భారత క్రీడా సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా ప్రాజెక్టను ప్రారంభించింది. అందులో భాగంగా తెలంగాణ లో 17 జిల్లాలకు ఖేలో ఇండియా కేంద్రాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ములుగు జిల్లా కు కూడా సైక్లింగ్ విభాగంలో ఖేలో ఇండియా కేంద్రం సీనియర్ కోచ్ పి.ఆసిలాల్ మంజూరు చేయబడింది. ఈ కేంద్రాల ఏరా ్పటును జిల్లా రాష్ట్ర క్రీడా సంస్థలు పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా సైక్లింగ్ కోచ్ పి.అసిలాల్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైస్ఓ పి.వి,ర్ చారి, వినోద్, రాజేందర్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా ప్రత్యేక గుర్తింపు

## షూటింగ్‌బాల్ క్రీడలు ప్రారంభించిన ఎంపిపి

**కేసము ద్రం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

యువతీ యువకులకు క్రీడల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశాలు ఎదురొస్తాయని కేసముద్రం ఎంపిపి ఓలం చంద్రమోహన్ అన్నారు. కేసముద్రంలో 41వ తెలంగాణ షూటింగ్ బాల్ (సీనియర్స్ మెన్ అండ్ విమెన్) క్రీడలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. క్రీడల ప్రారంభ సూచకంగా ఎంపిపి జాతీయజెండాను ఎగుర వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలని, క్రీడాకారులు తమతమ ప్రాంతాలకు పేరు తీసుకురావాలని కోరారు. ఆటలను రోజువారీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని గడించవచ్చన్నారు. షూటింగ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో ప్రారంభమైన ఈ క్రీడ ప్రస్తుతం తెలంగాణాకు చేరిందన్నారు. షూటింగ్‌బాల్ క్రీడ క్రీడాకారులకు ఒక వరమని, దీనిలో గుర్తింపు పొందినవారు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. మొదటిరోజు క్రీడల్లో 54 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార ్యదర్శి సిహెచ్ ఐలయ్య, సర్పంచ్ భట్టు శ్రీనివాస్, వైస్ఎంపిపి నవీన్‌రెడ్డి, వెంకన్న, నజీర్‌అహ్మద్, తొనుపునూరి వెంకన్న, చిల్ల ంచర్ల సతీష్, ఆదాం, మదార్, రమేష్‌రెడ్డి, పిడిలు నాగయ్య, శ్యాంబాబు, భిక్షపతి, పిఇటిలు రాజేందర్, రవికుమార్, శ్రీను, ప్రేమ్, కమల్‌కిషోర్, విజయ్‌చందర్, సునీల్, ప్రవీణ్, నసీరుద్దీన్, మధుకర్ పాల్గొన్నారు.



# వినియోగదారుల ఫోరం మండల కమిటీల ఎన్నిక

**చిట్యాల, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ వినియోగదారుల ఫోరం చిట్యాల, టేకుమట్ల మండలాల కమిటీలను ఏకగ్రీవంగా నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు గడ్డం సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి కాటారపు రాకేష్ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈమేరకు జిల్లా బాధ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. చిట్యాల మండల అధ్యక్షునిగా చల్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా కారపాకల దేవేందర్, ఉపాధ్యక్షునిగా ముడికే ఉదయ్ కిరణ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా టేకుమట్ల మండల అధ్యక్షునిగా బోండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా నరాల అశోక్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.



# మహిళా హక్కులను కాలరాయద్దు

## మహిళా చట్టాలను పటిష్టం చేయాలి

## మహిళలే జాతి ఉన్నతికి ఆధారం

## వరంగల్ క్రైం డిసిపి పష్పారెడ్డి

**వరగల్ క్రైం, డిసెంబర్ 09, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ హింస వ్యతిరేఖ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్లో సఖి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వరంగల్ క్రైం డిసిపి పష్పారెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ మహిళా హక్కుల చట్టాలను పటిష్టం చేసి అమలు చేసినప్పుడే బ మహిళకు రక్షణ ఉంటుందని అన్నారు. మహిళాల హక్క్కుల కోసం చట్టాను అవగతం చేసుకోని సంయుక్త పోరాటం చేయడం అవసరం అన్నారు. మహిళలకు ఆడపిల్లలకు చట్టాలపై అవగాన కల్పించాలని ప్రతి ఆడ పిల్లలను కాపాడుకునే గురుతర భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. జాతి ఉన్నతికి దేశ అభివృద్ధికి మహిళలే మూల కారణం అని బాల్య వివాహాలు, సామాజి మాధ్యమాలపై అవగాహన కల్పించాలని, తల్లి దండ్రులు తమ పిల్లలపై ఎప్పుడూ నిఘా ఉంచాలని వారికి సంబందించిన కదలికలను గమనించాలని అన్నారు. మానవ హక్కులు మహిళ హక్కులే అని స్వతహాగా స్త్రీ శక్తివంతురాలని కుటుంబ వ్యవహారాలు ఆమె హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. జాతి, రంగు, లింగ, బేదం. బాష, మతం, హక్కు రాజకీయం ఏ ఇతర రంగాల్లో హక్కుల సేచ్ఛకు అడ్డుకాకూదదని అన్నారు. 1948 డిసెంబర్ 10వ తేది ఐక్యరాజ్య సమితి మానవ హక్కు తీర్మానాన్ని ప్రకటించిందని మానవ జాతి ఒకటే కుటుంబం అని గౌరవ మర్యాదలు సమానంగా కలిగి ఉండేలా ప్రతిపాదించందని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహక ప్రతినిదులు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# రామప్పను సందర్శించిన కాలిఫోర్నియా దేశస్తుడు

**వెంకటాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**



ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని కాలిఫోర్నియా దేశస్తుడు జాష్ శుక్రవారం సందర్శించుకున్నారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన ఆయన రాలింగేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం గౌడ్ గోర ంట్ల విజయ్ కుమార్‌ను ఆలయం చరిత్రి, శిల్ప కళాసంపద గురించి వివరించారు.

# జిల్లా స్థాయిలో బహుమతి పొందిన పూజిత

## బహుమతి అందించిన ఎమ్మెల్యే సీతక్క




**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

ఇన్స్‌పైర్ పోటీలలో వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినీ చీకుర్తి పూజిత బహుమతి పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. బహుమతి గెలుపొందిన విద్యార్థినినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జి. పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త క్వార్టర్ల నిర్మాణానికి

# సింగరేణి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి..)

2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో జరిగిన సింగరేణీయుల ఆత్మీయ సమ్మేళనంలో సిఎం కెసిఆర్ సింగరేణి వ్యాప్తంగా పాత క్వార్టర్ల స్థానంలో కొత్తవి, సౌకర్యవంతమైన క్వార్టర్లను సింగరేణి సంస్థ నిర్మించి ఇస్తుందని కార్మికులకు హామీ ఇచ్చారని, ఈ మేరకు ఇప్పటికే సింగరేణి సంస్థ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆర్జీ 3 ఏరియా, సత్తుపల్లి ప్రాంతాల్లో 1853 క్వార్టర్లను నిర్మించిందని, రెండో దశలో ఇప్పుడు మరో 643 క్వార్టర్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సింగరేణిలో 43వ వేల మంది ఉద్యోగులు పని చేస్తుండగా, 49,919 క్వార్టర్లు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యమంత్రి ఆదేశానుసారం కొత్తగా గనులు విస్తరిస్తున్న ప్రాంతాల్లోనూ, కాలం చెల్లిన క్వార్టర్ల స్థానంలో ఆధునిక డబుల్ బెడ్ రూం క్వార్టర్లను నిర్మిస్తున్నామని అన్నారు. కార్పొరేట్ ఏరియాలో (కొత్తగూడెం) 209, కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రాంతంలో 353చ సత్తుపల్లి ప్రాంతంలో 81 క్వార్టర్లను నిర్మిస్తున్న ప్రకటించారు.

### సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా సింగరేణి...:

కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తూ దేశంలో ఎక్కడా లేని అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి సూచన మేరకు కార్మికులకు ఉచిత కరెర్, సొంతింటి నిర్మాణానికి 10లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, కార్మికుల తల్లిదండ్రులకు ఉచిత వైద్యం, కార్మికుల పిల్లల ఉన్నత చదవులకు, ఫీజు రియంబర్స్ మెంట్, 10 రేట్లు పెంచి చెల్లిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్, ప్రతి యేటా లాభాల్లో వాటా వంటి అనేక పథకాలు ఇక్కడ అమలు జరుగుతున్నాయని సిఅండ్ఎండి పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాలు సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా ఈ యేడాది 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకు న్నామని, ఈ దిశగా ఉద్యోగులందరూ కృషి చేయాలని, తద్వారా చరిత్రలోనే అత్యధిక లాభాలు, సంక్షేమం అందుకోవచ్చని అన్నారు.

